ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


THURSDAY 16TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 29 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 16 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :29 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## దేశవ్యాప్తంగా డీలిమిటిటేషన్ సెగలు

- నిప్పుతో చెలగాటమాడుతున్న కేంద్రం
- తమిళనాడు సిఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాల ప్రదర్శనకు పిలుపు



➢ 2వ పేజిలో..



## నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

- మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ
- ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం
- వాడీవేడీగా సాగనున్న సమావేశాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్15 పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత

➢ మిగతా 2వ పేజిలో..

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

- యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి ఆగ్రహం
- మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మం
- రెండేళ్లలో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయం
- లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు
- మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష



హైదరాబాద్,ఏప్రిల్15 తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం

➢ మిగతా 2వ పేజిలో..

## వారసత్వ కట్టడాలను పరిరక్షించాలి

- పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి
- కుతుబ్‌షాహి టూంబ్స్ తదితర కట్టడాలను పరిశీలించిన జూపల్లి

హైదరాబాద్, ఏప్రిల్15 కుతుబ్ షాహీ టూంబ్స్ లోని ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లో జరుగుతున్న పనులను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. సెవెన్ టూంబ్స్ కటోరా హౌస్, కేబీ మ్యూజియంను ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ లో కేసు పెండింగ్ గురించి చర్చించారు. కేసు పూర్వాపరాలను గురించి వివరించారు. ట్రిబ్యునల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులను మినహాయించి, మిగిలిన పనులను వారంలోగా ప్రారంభించి, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుతుబ్ షాహి టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణానికి



➢ మిగతా 2వ పేజిలో..

## పరిగి భూసేకరణ ఆపేవరకు ఉద్యమిస్తాం

- అమాయక రైతుల నోటికాడి బుక్క లాక్కోవద్దు
- కలెక్టర్ స్పష్టమైన హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తాం
- వికారాబాద్ ఆర్డీవో ఆఫీస్ ఎదుట కల్వకుంట్ల కవిత, విశారదన్ మహరాజ్ ధర్నా
- నడిఎండలో నాలుగు గంటలకు పైగా బైఠాయింపు
- కవిత, విశారదన్ అరెస్ట్.. బంటారం పోలీస్ స్టేషన్ కు తరలింపు
- పోలీసుల ఓవరాక్షన్.. కవరేజీకి వెళ్లిన మీడియా ప్రతినిధులు కెమెరాలు లాక్కున్న పోలీసులు



➢ మిగతా 2వ పేజిలో..

## బంగ్లా పౌరుల పడవ మునక

- 250 మంది గల్లంతు..ముమ్మర గాలింపు

ఢాకా,ఏప్రిల్15 అండమాన్ తీర సముద్రంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోహింగ్యా శరణార్థులు, బంగ్లాదేశ్ పౌరులతో వెళ్తోన్న ఓ పడవ మునిగిపోయింది. ఘటనలో దాదాపు 250 మంది గల్లంతయ్యారు. వారి కోసం సముద్రంలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి శరణార్థుల హైకమిషనర్, ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ఈ పడవ దక్షిణ బంగ్లాదేశ్ లో టేక్‌నాఫ్ ప్రాంతం నుంచి బయల్దేరినట్లు ఈ ప్రకటనలో ఐరాస అధికారులు పేర్కొన్నారు. మలేసియా వెళ్తుండగా బలమైన ఈదురుగాలులు, కెరటాల ఉద్ధృతి కారణంగా

➢ మిగతా 2వ పేజిలో..

## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

- శాశ్వతమైన ఒప్పందం వైపే మొగ్గు చూపుతున్నాం
- ట్రంప్ మరోమారు కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్,ఏప్రిల్15 పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన తనకు లేదని.. శాశ్వతమైన

➢ మిగతా 2వ పేజిలో..

## మహిళా బిల్లుకు ఓకే ..డీలిమిటేషన్ బిల్లుకు నో

### వ్యతిరేకంగా ఓటేస్తామన్న ఖర్గే



న్యూఢిల్లీ,ఏప్రిల్15 పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ల బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్.. డీలిమిటేషన్ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తామని ప్రకటించింది. కాగా, దేశవ్యాప్తంగా నియోజక వర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ రెండు బిల్లులను ఏప్రిల్ 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం రెడీ అయింది. ఈ క్రమంలో పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలు, బిల్లులకు మద్దతు ఇవ్వాలా వద్దా అనే అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి బుధవారంఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో భేటీ అయ్యింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో కూటమి నేతలు వివిధ అంశాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై అనాడైనా ఇనాడైనా కాంగ్రెస్‌ది ఒకటే స్టాండ్ అని పేర్కొన్నారు. డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ట్రిక్కులకు వ్యతిరేకమని.. మహిళా రిజర్వేషన్లు అంటూ దొంగ దారిలో డీలిమిటేషన్ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని.. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలియజేశారు. డీలిమిటేషన్‌పై ఇండియా కూటమి పార్టీలు ఏకతాటిపై ఉన్నాయని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసమే హడావుడిగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను ప్రవేశ పెడుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో సమిష్టిగా పోరాడుతామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి అనుకూలంగానే ఉందని.. కానీ దానిని తీసుకువచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని కాంగ్రెస్

➢ మిగతా 2వ పేజిలో..




## రూ. 25 లక్షల కోట్లు నష్ట పరిహారం చెల్లించాలి

### రెండోదఫా చర్చల వేళ ఇరాన్ డిమాండ్

టెహ్రాన్,ఏప్రిల్15 అమెరికాతో రెండో సారి శాంతి చర్చలు ప్రారంభం కానున్న వేళ ఇరాన్ కీలక డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. ఇటీవల జరిగిన యుద్ధంలో తమ దేశానికి భారీ నష్టం వాటిల్లిందని పేర్కొంటూ, దాదాపు 270 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 25 లక్షల కోట్లు పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. తమకు జరిగిన నష్టాలను భర్తీ చేసేందుకు ఇతర దేశాలు సహాయ పడాలని ఇరాన్ కోరుకుంటోంది. యుద్ధం కారణంగా దేశంలోని మౌలిక సదుపాయాలు, గృహాలు, రవాణా వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ నష్టాన్ని దేశం ఒంటరిగా భరించడం సాధ్యం కాదని, అంతర్జాతీయ స్థాయిలో పరిహారం

➢ మిగతా 2వ పేజిలో..

# నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాదించింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ నిబంధనను సవరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత అసెంబ్లీ స్థానాలను పునర్విభజించడానికి అవకాశం కల్పించారు. ఆర్టికల్ 334ఏలో ఇదివరకు 106వ రాజ్యాంగ సవరణ చట్టం-2023 (మహిళా రిజర్వేషన్ల చట్టం) ఆమోదం పొందిన తర్వాత చేపట్టే తొలి జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్ పక్రియ పూర్తయిన వెంటనే ఇవి అమల్లోకి వస్తాయని స్పష్టత ఇచ్చారు. 84వ రాజ్యాంగ సవరణ చట్టం-2001లో ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332లను సవరించి 1971 జనాభా లెక్కల ప్రకారమే పార్లమెంటు, అసెంబ్లీల సీట్లను కేటాయించాలని పేర్కొన్నారు. 2026 తర్వాత తొలి జనాభా లెక్కలు చేపట్టేంతవరకూ వాటిని పునర్విభజించకూడదని షరతు విధించారు. 2003లో చేసిన 87వ రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 81, 82, 170, 330లను సవరించి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను పెంచకుండా 2001 జనాభా లెక్కల ప్రకారం ఆయా రాష్ట్రాల్లోని స్థానాలను పునర్విభజించు కోవడానికి అవకాశం కల్పించారు. దీని ప్రకారం 2008లో నియోజకవర్గాల పునర్విభజన చేయగా 2009 ఎన్నికల్లో అవి అమల్లోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పునర్విభజన కోసం సుప్రీంకోర్టు ప్రస్తుత/ మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కానుంది. బిల్లు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొంది చట్టరూపం దాల్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి కమిషన్ అమల్లోకి వస్తుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత/మాజీ న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గానీ, ఆయన నామినీగానీ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఉంటారు. అలాగే రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమితులవుతారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న పార్లమెంటు, అసెంబ్లీలతోపాటు, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని అసెంబ్లీ స్థానాల పునర్విభజననూ చేపడుతుంది. తాజా జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఎన్ని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు ఉండాలన్నది ఈ కమిషన్ నిర్ణయిస్తుంది. అలాగే రాష్ట్రాలవారీగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను విభజిస్తుంది.

## దేశవ్యాప్తంగా డీలిమిటిటేషన్ సెగలు

- నిప్పుతో చెలగాటమాడుతున్న కేంద్రం
- తమిళనాడు సిఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాల ప్రదర్శనకు పిలుపు

చెన్నై,ఏప్రిల్15 దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు హాట్ టాపిక్ అయింది. గురువారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాలు మిశ్రమ గళాన్ని వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీలిమిటేషన్ పక్రియను దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న 'చారిత్రక అన్యాయం'గా స్టాలిన్ అభివర్ణించారు. 'కేంద్ర ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోంది. జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ది చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా నేడు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గొంతు నొక్కడం సమాఖ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని, ఇప్పుడు రాజకీయంగా కూడా మొండిచేయి ఎదురవుతుందని ఆయన వాదిస్తున్నారు. దక్షిణాది ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి. ఈ పోరు కేవలం సీట్ల కోసం మాత్రమే కాదు, దక్షిణాది రాష్ట్రాల ఉనికి, గౌరవం కోసమని విపక్ష పార్టీలు చెబుతున్నాయి.

## బంగ్లా పౌరుల పడవ మునక

➢ మొదటి పేజి తరువాయి

మునిగినట్లు వెల్లడించారు. కాగా.. ఈ పడవలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించారని, అది కూడా ప్రమాదానికి కారణమై ఉండొచ్చని తెలిపారు. ఈ పడవ ఏప్రిల్ 4న బంగ్లాదేశ్ నుంచి బయల్దేరినట్లు తెలుస్తోంది. కాక్స్ బజార్‌లోని శరణార్థుల శిబిరాల్లో ఉన్న వీరు కనీస జీవన సదుపాయాల కోసం మలేసియాకు వలస వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్నట్లు ఐరాస అధికారులు వెల్లడించారు. వాస్తవానికి రోహింగ్యాలు.. మయన్మార్‌కు చెందినవారు. కానీ, 2017లో అక్కడి సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు లక్షలాది రోహింగ్యాలు బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. దీంతో కాక్స్ బజార్‌లో శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి. అయితే, ఇటీవల ఇక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వీరంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాట పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు.

## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

➢ మొదటి పేజి తరువాయి

ఒప్పందం వైపే తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. కాల్పుల విరమణను పునరుద్ధరించకుండానే అవి ముగిసే అవకాశముందని తెలిపారు. చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదన్నారు. వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాశ్వత శాంతిఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా ఎదురుచూస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లో మరోసారి ఇరాన్ అధికారులతో సమావేశమవనున్నట్లు తెలిపారు. రెండోవిడత చర్చలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ..ఆ రెండు రోజులు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. గతంలో ఇరాన్‌లో ఉన్న అతివాద శక్తులు పోయి.. ప్రస్తుతం కొత్త పాలన నెలకొందన్నారు. కొత్త పాలకుతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## రూ. 25 లక్షల కోట్లు నష్ట పరిహారం చెల్లించాలి

అవసరమని ఇరాన్ పేర్కొంది. గృహ నిర్మాణాలు, మౌలిక వసతులు ధ్వంసం అవడమే కాకుండా, చమురు, వాణిజ్య రంగాల్లో మూసివేత వల్ల నష్టాలు భారీగా ఉన్నాయని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నష్టాల అంచనా ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. తమ నష్టాలను భర్తీ చేసుకునేందుకు హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లే నౌకలపై పన్ను విధించడం వంటి చర్యలను కూడా ఇరాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాగా, యుద్ధ సమయంలో ఐదు అరబ్ దేశాలు తమ భూ భాగాన్ని ఉపయోగించేందుకు అమెరికా-ఇజ్రాయెల్ దళాలకు అనుమతి ఇచ్చాయని, ఆ దేశాలు కూడా తమకు పరిహారం చెల్లించాలని ఇరాన్ ఇప్పటికే కోరింది.

## మహిళా బిల్లుకు ఓకే ..డీలిమిటేషన్ బిల్లుకు నో

➢ మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం లోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా తామంతా పార్లమెంట్‌లో ఐక్యంగా పోరాడుతామని ఖర్గే పేర్కొన్నారు. కనీసం జనగణన కూడా పూర్తి చేయకుండా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. కొత్త జనాభా లెక్కల తర్వాతే డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య (550)ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ క్రమంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి.

## వారసత్వ కట్టడాలను పరిరక్షించాలి

సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. క్లియరెన్స్ స్టేజిలో ఉన్నాయని, ఆయా శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారు. అనంతరం కటోరా హౌస్ ను సందర్శించారు. కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ ఆటోఆరిటీని సమన్వయం చేసుకుని , డీపీఆర్ ను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కటోరా హౌస్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కటోరా హోస్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని అధికారులు ఆదేశించారు. తర్వాత గోల్కొండ కోట సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాన్నారు. ఈ ప్రతిపాదనలను నేషనల్ మోనుమెంట్ మిషన్ అథారిటీకి పంపి అనుమతులు పొందాలని సూచించారు. అక్కడి నుంచి ఖజానా బిల్డింగ్ మ్యూజియంకు చేరుకున్నారు. ఎంతో చారిత్రాత్మక విలువైన కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియం ను పర్యాటకంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రదేశంలో చేనేత వస్త్రాల ప్రదర్శన ను ఏర్పాటు చేయాలని పురావస్తు , అధికారులను ఆదేశించారు. కేబీ మ్యూజియం వెనక భాగంలో ఉన్న ఆక్రమణలను పోలీస్ శాఖ సహకారంతో వారం రోజుల్లో తొలగించాలని అన్నారు.౹ ÷లంగాణలో అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, వాటిని ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వాటిని అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీటీడీసీ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, ఇతర శాలల అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

➢ మొదటి పేజి తరువాయి

ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ కొనుగోళ్ల విషయానికి వస్తే.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం మీద మార్కెట్ యార్డ్‌లను ఆధునీకరించి, రైతులకు అనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## పరిగి భూసేకరణ ఆపేవరకు ఉద్యమిస్తాం

వికారాబాద్ ఏప్రిల్15: పరిగి ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అమాయక రైతుల భూములు లాక్కునేందుకు కుట్రలు చేస్తోందని.. బలవంతపు భూసేకరణ ఆపేవరకు ఉద్యమం కొనసాగిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పరిగి మండలం కళ్లాపూర్, రాపోల్, భట్ల చందారం గ్రామాల్లో భూసేకరణకు నిరసనగా ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్, బాధిత రైతులతో కలిసి బుధవారం వికారాబాద్ ఆర్డీవో ఆఫీస్ ఎదుట ధర్నా చేశారు. నాలుగు గంటలకు పైగా నడిఎండలో బైఠాయించి ఆందోళన చేశారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతుల భూములు తీసుకుంటూ వారి నోటి కాడి బుక్క లాక్కుంటోందని మండిపడ్డారు. రైతుల భూములు లాక్కుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పాపానికి ఆ పార్టీని కాల్చి బూడిద చేసినా పాపం లేదన్నారు. కళ్లాపూర్, రాపోల్, భట్ల చందారం సహా పలు గ్రామాల్లో రైతుల మొత్తం భూములను తీసుకొని వారికి దిక్కులేని పరిస్థితి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడి రైతుల బాధ రాష్ట్రం మొత్తానికి తెలియాలన్న ఉద్దేశంతోనే వికారాబాద్ లో ఆందోళన చేపట్టామన్నారు. పరిశ్రమల పేరుతో ప్రభుత్వం సేకరించనున్న 1250 ఎకరాల్లో వెయ్యి ఎకరాలు అసైన్డ్ భూములేనని, మిగతా 250 ఎకరాల భూమి కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులవేనని చెప్పారు. ఏళ్ల క్రితం ఇచ్చిన భూములను లాక్కోవటమంటే వారి పొట్ట కొట్టటమేనని విమర్శించారు. ఈ కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో రైతులు ఎక్కడ కూడా సంతోషంగా లేరని చెప్పారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, యూరియా, మద్దతు ధర ఇలా ఏదో ఒక సమస్యతో రైతులంతా బాధపడుతున్నారని చెప్పారు. ఒక వైపు మూసీ బాగు చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి...మరో వైపు మూసీ నెత్తిన పరిశ్రమలు తెచ్చిపెడతానని అంటున్నాడని విమర్శించారు. పరిశ్రమల కాలుష్యాన్ని మళ్లీ మూసీలోకి తరలిస్తారా? అని ప్రశ్నించారు.

పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లైంది

రాష్ట్రంలో రైతుల పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లైందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రైతుల పట్ల ఎలా వ్యవహరించిందో అంతకన్నా దారుణంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. పెద్ద రైతుల జోలికి పోకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులనే ఈ ప్రభుత్వం టార్గెట్ చేసిందన్నారు. భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేకపోయినప్పటికీ బలవంతంగా వారి నుంచి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరగనివ్వమన్నారు. ఎక్కడ రైతులకు అన్యాయం జరిగితే అక్కడ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ ఉంటుందన్నారు. మరో పది రోజుల్లో తెలంగాణకు ప్రాంతీయ పార్టీ రాబోతుందని...పార్టీ ఏర్పాటు తర్వాత కూడా మరిన్ని ప్రజా ఉద్యమాలు చేస్తామని చెప్పారు.

స్పష్టమైన హామీ ఇవ్వని కలెక్టర్

పరిగి ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూములు కోల్పోతున్న రైతుల సమస్యపై కలెక్టర్ తో కవిత మాట్లాడారు. ఆందోళన విరమించాలని నచ్చచెప్పేందుకు కలెక్టర్ స్వయంగా కవితకు ఫోన్ చేశారు. ఐతే బాధిత రైతుల సమస్యలను కలెక్టర్ స్వయంగా వినాలని ఆమె కోరారు. రైతులు భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకోవాలనుకుంటున్న భూములన్నీ కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులవేనని గుర్తు చేశారు. వారందరి దగ్గరకు కలెక్టర్ వెళ్లి వారి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటేనే ఆందోళన విరమిస్తామని చెప్పారు. దీనిపై ఆర్డీవో తో మాట్లాడుతానంటూ కలెక్టర్ స్పష్టమైన హామీ ఇవ్వలేదు. దీంతో కవిత, విశారదన్ ఆందోళన కొనసాగించారు.

### పోలీసుల ఓవరాక్షన్

రైతుల భూముల విషయంలో ఆందోళనకు దిగిన కవిత, విశారదన్ పట్ల పోలీసులు ఓవరాక్షన్ చేశారు. వారిని బలవంతంగా ఆరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. పోలీసుల తీరుపై కవిత, విశారదన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కవిత, విశారదన్ ను అరెస్ట్ చేసి బంటారం స్టేషన్ కు తరలించారు. అటు రైతుల ఆందోళనలో జర్నలిస్టుల, రైతుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. కెమెరాలు లాక్కొని జర్నలిస్టులను నెట్టేశారు.

### తెలంగాణకు అన్యాయం చేసే కుట్ర

జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాల పునర్విభజన సాకుతో తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్ర చేస్తోందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తెలంగాణ ప్రజల గొంతు అణిచివేయాలని చూస్తే ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. ఆర్థికాభివృద్ధి, కుటుంబ నియంత్రణను పాటించి దేశానికి దక్షిణాది రాష్ట్రాలు ఆదర్శంగా నిలిచాయని కవిత అన్నారు. అలాంటి రాష్ట్రాలను మరింత ప్రోత్సహించాల్సింది పోయి రాజకీయ ప్రాధాన్యత తగ్గించే కుట్ర చేస్తారా అని మండిపడ్డారు. పార్లమెంట్ లో తెలంగాణ తో పాటు దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని కాపాడుకుంటామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం పార్లమెంట్ లో తెలంగాణకు ఉన్న 3.13 శాతం ప్రాతినిధ్యమే చాలా తక్కువని చెప్పారు. ఈ శాతాన్ని పెంచాల్సింది పోయి... ఇష్టానుసారంగా పరిమితులు విధించటం సరికాదన్నారు.

## పెట్రోల్ బంకుల్లో నో హెల్మెట్.... నో పెట్రోల్



జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 15 :
పెట్రోల్ బంకుల్లో నో హెల్మెట్... నో పెట్రోల్ అనే నినాదంతో జనగామ రూరల్ సిఐ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ కలిసి బుధవారం మండల కేంద్రంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రఘునాథపల్లి పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అరైవ్... అలైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా రూరల్ పోలీస్ కార్యాలయానికి వచ్చే వాహనదారులు హెల్మెట్ లేనిదే లోనికి ప్రవేశించరాదనే ఫ్లెక్సీ పోలీస్ స్టేషన్ ఎదుట ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 19న మోడల్ స్కూళ్ల ప్రవేశ పరీక్ష



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 15:
తెలంగాణ మోడల్ స్కూళ్లలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 10వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 19న (ఆదివారం) ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని వేల్ది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశాలకు జరిగే ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశాలకు జరిగే ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రవేశ పరీక్ష రాసే అభ్యర్థులుడ్డు పరీక్ష హాల్లోకి పరీక్ష ప్యాడ్, హాల్ టికెట్, బాల్ పెన్నులు. తాగు నీరు బాటిల్ తప్ప మరే ఇతర సామాగ్రిని పరీక్ష హాల్లోకి తీసుకరావద్దని ప్రిన్సిపాల్ సూచించారు.

## విషు సందర్బంగా టౌన్ షిప్ లో శ్రీ అయ్యప్ప స్వామికి విశేష పూజలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి 15 ఏప్రిల్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: విషు పండుగ సందర్బంగా ఎన్ టి పి సి, పి టి ఎస్ వైకుంఠపురం లోని హరిహర దేవాలయం ప్రాంగణం లోగల శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం బ్రహ్మశ్రీ శ్రీ రాంపెల్లి వామనశర్మ ఘనపతి హోమం నిర్వహించారు. అనంతరం ప్రాంగణం లోని ఉత్సవ మూర్తులకు, మూల విరాట్ కి పంచామృతాలతో స్వామి వారికి అభిషేకం చేసి నైవేద్యం, హారతి సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు. ఈ పూజా కార్యక్రమంలో రామగుండం కమిషనరేట్ ఏ సి పి మడత రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. వారి గోత్ర నామాలతో అర్చన చేసారు. హరి హర దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో బ్రహ్మశ్రీ రాంపెల్లి వామనశర్మ గారు మాట్లాడుతు.. అయ్యప్ప భక్తులకు అత్యంత పుణ్యప్రదమైన మరియు ఆధ్యాత్మికంగా శక్తివంతమైన రోజు ఈ రోజు అని ఈపవిత్ర దినాన స్వామి వారిని ప్రసన్నం చేసుకొని మరియు ఆత్మశుద్ధి చేసుకోవాలి అన్నారు. మధ్యాహ్నం స్వామి వారికి మహా నైవేద్యం సమర్పించి అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు తిరుపతి, దేవాలయం కమిటీ సభ్యులు పి సంపత్ రావు, వెంకట్ రెడ్డి, ఎ బి సి రెడ్డి, గురుస్వాములు, ప్రభాకర్ గురు స్వామి, శేషు కుమార్ (వీరప్పన్) గురు స్వామి శ్రీధర్, దీక్షిత్ శ్రీనివాస్ స్వామి, ముక్తా శ్రీనివాస్ మరియు హనుమాన్ దీక్షా పరులు పుర ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.

# టౌన్షిప్ లోని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక మహా పడిపూజ కార్యక్రమాలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
కేరళ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిర్వహించే విశు పండుగ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఉదయం కార్యక్రమాలు మంగళవాయిద్యాల మధ్య ప్రారంభమయ్యాయి. స్వామివారికి పవిత్ర అభిషేకం నిర్వహించగా, అనంతరం గణపతి హోమం





నిర్వహించారు. హోమంలో వేద పండితులు వేదమంత్రాలు ఘోషిస్తూ యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజల ద్వారా భక్తులు శాంతి, ఐశ్వర్యం, ఆరోగ్యం కలగాలని ప్రార్థనలు చేశారు. సాయంత్రం వేళ మహా పడిపూజ ఎంతో వైభవంగా జరిగింది. అనంతరం పల్లకి సేవలో స్వామివారిని ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. దీపాల కాంతులు, భక్తుల హర్షధ్వానాల మధ్య పల్లకి సేవ ఎంతో ఆహ్లాదకరంగా సాగింది. తరువాత కనకాభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేశారు. ఆలయ పూజారి వామన శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అయ్యప్ప స్వామి హరిహర సుతుడిగా, ధర్మశాస్త్ర స్వరూపుడిగా భక్తులచే పూజించబడతాడు. శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందినది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు మకరజ్యోతి దర్శనం కోసం అక్కడికి చేరుకుంటారు. అయ్యప్ప స్వామి భక్తులకు నియమ నిష్టలు, భక్తి, సహనం వంటి విలువలను బోధిస్తాడని విశ్వాసం. ఈ విశు పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించాయి. దేవాలయం అంతటా భక్తి వాతావరణం నెలకొని, భక్తులు స్వామివారిని స్మరిస్తూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.



# ఎన్టీపీసీ రామగుండంలో ముగిసిన అంబేద్కర్ జయంతి వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు ఎన్టీపీసీ రామగుండంలో ఘనంగా ముగిసాయి. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.
ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మహేంద్ర కుమార్ అంబేద్కర్ పోరాటం, సమానత్వ సమాజ నిర్మాణంలో ఆయన పాత్రపై వివరించారు. జీఎం ఓ అండ్ ఎం (తెలంగాణ) ముకుల్ రాయ్, జీఎం ఓ అండ్ ఎం (రామగుండం) మనీష్ అగ్రవాల్ అంబేద్కర్ కలల భారత నిర్మాణంపై ప్రసంగించారు. ఈడీ ఉ హెచ్ఓపీ చందన్ కుమార్ సమంత అంబేద్కర్ జీవితం, విద్య ద్వారా సాధించిన విజయాలు, సాహిత్యం, సామాజిక సంస్కరణలు మరియు దేశ నిర్మాణంలో చేసిన సేవలను వివరించారు. సాయంత్రం కాకతీయ ఫంక్షన్ హాల్లో కార్యక్రమం కొనసాగింది. ముఖ్య అతిథిగా చందన్ కుమార్ సమంత, డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత హాజరయ్యారు. స్వేతా కుల్వాడే, ముకుల్ రాయ్, మనీష్ అగ్రవాల్, బిజోయ్ జోస్, అవిజిత్ దత్తా, సాగర్ రంజన్ సాహూ, నితీష్ కుమార్, సాగర్ రాజు, భాస్కర్ రెడ్డి, వి. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. దీపప్రజ్వలన అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బుద్ధ వందన కార్యక్రమం ప్రశాంత వాతావరణాన్ని కల్పించింది. వాదవివాద పోటీలు నిర్వహించి పాల్గొన్న వారు అంబేద్కర్ ఆలోచనలు, సేవలను ప్రతిబింబించారు. అనంతరం సామాజిక కార్యకర్త ప్రశాంత్ భౌ నగర్కర్ అంబేద్కర్ జీవిత పోరాటం, సామాజిక సంస్కరణలలో కీలక ఘట్టాలు, దేశానికి చేసిన సేవలను వివరించారు. అలాగే బాబు హార్దాస్ ఎల్.ఎన్. పాత్రను, "జై భీమ్" నినాదం ఉద్భవాన్ని వివరించారు. ఛత్తీస్‌గఢ్ గిరిజన కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని ఉజ్వల్ గన్వీర్ సమర్థంగా నిర్వహించగా, ధమ్మదీప్ దుపారే కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.





### పార్లమెంట్‌లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు

# ఆమోదానికి స్వాగతిస్తూ హైదరాబాద్‌లో నారీ శక్తి అభియాన్ బైక్ ర్యాలీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: పార్లమెంట్‌లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా హైదరాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో "నారీ శక్తి అభియాన్" కార్యక్రమాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి ఆధ్వర్యంలో కేశవ్ మెమోరియల్ కాలేజ్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్ చందర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సోదరీమణులను మోసం చేసే కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశ విభజనకు దారితీసే విధంగా వ్యాఖ్యలు చేస్తూ, అందులో భాగంగానే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ ం ా శ ా ం ు ని పేర్కొన్నారు. ఇలాంటి నీతిమాలిన రాజకీయాలను మానుకుని మహిళల అభివృద్ధి, సంక్షేమానికి తోడ్పడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, మెరుగు నరేష్, గుండబోయిన భూమయ్య, శిలరపు కల్యాణ్, బూడిద హర్ష తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 15:

రోడ్డు భద్రతపై విద్యార్థులు మరింత అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ అన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్... అలైవ్ కార్యక్రమంలో భాగంగా రఘునాథపల్లిలోని సెయింట్ అల్ఫాన్సెస్ హైస్కూల్ విద్యార్థులతో బుధవారం పోలీసులు మానవహారంతో పాటు ర్యాలీ నిర్వహించి అనంతరం రోడ్డు భద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తగా ఉండాలని, ద్విచక్ర వాహనంపై వెళ్లే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, జీబ్రా క్రాసింగ్ వి నియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాల్సిన అవశ్యకత గురించి వివరించారు. విద్యార్థులతో తమ తల్లిదండ్రులకు హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడుపకూడదని. కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలని పోత్సహిస్తూ లెటర్స్ రాయించారు.



# పవర్ హౌస్ హనుమాన్ జంక్షన్ వద్ద దోస్త్ షార్ట్ ఫిలిం చిత్రీకరణ ప్రారంభం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సృజనాత్మక రంగానికి మరింత ఉత్సాహాన్ని నింపుతూ "దోస్త్" లఘు చిత్ర చిత్రీకరణ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. పల్లవి చరణం మీడియా క్రియేషన్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్‌ను బి పవర్ హౌస్ హనుమాన్ జంక్షన్ వద్ద ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు సినీ, మీడియా రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ చిత్రాన్ని రామగుండానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్, దర్శకుడు మోదుంపల్లి రామస్వామి రూపొందిస్తున్నారు. సమాజానికి సందేశం అందించే కథాంశంతో రూపొందుతున్న "దోస్త్" చిత్రం, నేటి యువతలో స్నేహం, బాధ్యత, విలువల ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా ఉంటుందని దర్శకుడు తెలిపారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన డైరెక్టర్ వర్మ, గోదావరిఖని సీనియర్ జర్నలిస్టు దయానంద్ గాంధీ, సినీ రచయిత దయ నర్సింగ్, దర్శకుడు దామెర శంకర్ చిత్ర బృందాన్ని అభినందించారు. క్లాప్ కొట్టి చిత్రీకరణ ప్రారంభించిన వారు, సందేశాత్మక చిత్రాలు సమాజంలో మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. వక్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం యువత ఎక్కువగా వినోదానికి మాత్రమే పరిమితమవుతున్న నేపథ్యంలో, ఇటువంటి సందేశాత్మక చిత్రాలు వారికి సరైన దిశను చూపగలవని చెప్పారు. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతాల్లో ఉన్న యువతకు అవకాశాలు కల్పిస్తూ, వారి ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేస్తున్న దర్శకుడు రామస్వామిని ప్రశంసించారు. ఈ లఘు చిత్రంలో స్థానిక ప్రతిభకు ప్రాధాన్యం ఇచ్చారు.





నటీనటులుగా భూమయ్య, కంది నాగరాజు తమ పాత్రలతో ఆకట్టుకోనుండగా, కెమెరామెన్ కార్తీక్ తన చిత్రీకరణ నైపుణ్యంతో సినిమాకు ప్రత్యేక అందాన్ని తీసుకురానున్నారు. శ్రీలత తదితరులు కూడా ఈ చిత్రంలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సాంకేతిక నైపుణ్యం, భావోద్వేగాలతో కూడిన కథ, యువతను ఆలోచింపజేసే సందేశంతో "దోస్త్" లఘు చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ద్వారా రామగుండం ప్రాంతం నుంచి మరిన్ని ప్రతిభలు వెలుగులోకి రావాలని సినీ ప్రముఖులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నటీనటులు గొల్లపల్లి రామలింగం, రాయి వేణుగోపాల్, సుమలత యాదవ్, డుగ్గు, విన్ను, సర్వర్, బాయ్ శ్రీనివాస్, వెంకటేశం, అసిస్టెంట్ కెమెరా సాయి, డాక్టర్ రాజు,నిర్మాత రచన దర్శకత్వం మోదుం పల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం లారీ కుటుంబాలకు మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ దయ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లారీ కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబురామగుండం గంగానగర్‌లోని లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు కుందూరి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లారీ యజమానులు, డ్రైవర్లకు గతంలో లోడింగ్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదురైనా, ప్రస్తుతం వద్ల టెండర్లు తదితర లోడింగ్ అవకాశాలు కల్పించడంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక పాత్ర పోషించారని తెలిపారు. సంఘంపై ఆధారపడి సుమారు 4000--5000 కుటుంబాలు, 800 లారీలు జీవనం సాగిస్తున్నాయని, ఈ కుటుంబాలకు అండగా నిలిచినందుకు ఇద్దరు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఖాజా మొయినుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ సుభాని, జాయింట్ సెక్రటరీ తరుణ్, క్యాషియర్ రఘుపతి రావు తదితరులు, పెద్ద సంఖ్యలో లారీ యజమానులు పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలపై డిమాండ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఏప్రిల్ 15: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సికింద్రాబాద్ నుండి రామగుండం రైల్వే స్టేషన్‌కు వచ్చిన డివిజనల్ కమర్షియల్ మేనేజర్ చరణ్‌ను రైల్వే బోర్డు మెంబర్ కాంగ్రెస్ నాయకుడు అనుమాస శ్రీనివాస్ జీన్స్ కలిసి పలు కీలక డిమాండ్లపై మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా రామగుండం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం నవజీవన్ ఎక్స్‌ప్రెస్, స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్, గరీబ్ రత్ ఎక్స్‌ప్రెస్, చెన్నై--జోధ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని కోరారు. అలాగే బల్లార్షా నుండి కాజీపేట్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణ వేళలను మార్పు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. రామగుండం ప్రాంతంలో ప్రయాణికుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో, ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించడం అత్యవసరమని తెలిపారు. ఈ అంశంపై గతంలో కూడా పలుమార్లు రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పి. కనకరాజ్, సుర తార, దండుగుల రజిత, ఈ. లక్ష్మణ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు రహీం, రాజేష్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం వెలుగు కోసం మేము సైతం అంటూ ప్రతి ఒక్కరు కదలి రావాలి.... ఎమ్మెల్యే మాకాన్సింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రైజింగ్ రామగుండం గా పేరు తీసుకువచ్చేశీదుకు మేము సైతం అంటూ ప్రతి ఒక పౌరుడు కదలి రావాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగశీగా 9వ డివిజన్ లో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి బుధవారం వార్డు సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగరాన్ని ఒక



స్వచ్ఛమైన అద్భుత నగరంగా తీర్చిదిద్దడం పౌరుల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అన్నారు. నగరంలోని నాలాల పూడిక తీత ఒక దశాబ్ద కాలంగా చేపట్టడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం రామగుండం నగర పాలక సంస్థకు సమర్థత ,అనుభవం కలిగిన పాలక వర్గం ఏర్పడిన క్రమంలో శానిటేషన్ తో పాటు అన్ని సమస్యలు తీరిపోతాయని అన్నారు. వర్షాకాలంలో వరద ముప్పు తో పాటు దుర్గంధం నుండి ప్రజలు పడుతున్న ఇబ్బందులు నివారించడానికి పూర్తి స్థాయిలో కాంక్రీట్ కాలువ నిర్మాణం త్వరలో చేపడతామని అన్నారు. ఊరంటే రామగుండంలా ఉండాలి అనే విధంగా ఈ నగరాన్ని రూపుదిద్దుకుందామని అన్నారు. రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ కాలువ లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. మునిసిపల్ సిబ్బందికి చెత్త ఇవ్వాలని అన్నారు. వర్షాకాలం లోపు నగరంలోని అన్ని నాళాల్లో పూడిక తొలగించే కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని అన్నారు. ఇళ్లతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వినోభా నగర్,రెల్లి వాడ లో ప్రవహిస్తున్న మురుగు నీటి కాలువలో యంత్రాలు, సిబ్బంది సహాయంతో పూడిక తొలగించి సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. ఎం ఎల్ ఎ, మేయర్ అధికారులకు ,సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తూ దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. ప్రెస్ క్లబ్ నుండి ప్రారంభించి గల్లీ గల్లీలో తిరుగుతూ మునిసిపల్ సిబ్బందికి సూచనలు ఇస్తూ పిచ్చి చెట్లు, కొమ్మలు, పొదలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగంధర్ తో పాటు పలువురు కార్పొరేటర్లు,నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఇ ఇ పి వి రామన్, టి పి ఎస్ నవీన్ , ఎ ఇ జమీల్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగ భూషణం, సూపర్ వైజర్ రవి కుమార్ , ఎలక్ట్రికల్ ఎ. ఇ. రాంజీ , వార్డు అధికారులు పాల్గొన్నారు.



## ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ బాలికల అభినందించిన నోడల్ ఆఫీసర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

2026 మార్చ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కుల సాధించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులను గౌరవ పెద్దపల్లి జిల్లా నోడల్ అధికారి మరియు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి దాసరి కల్పన గారు వారిని సత్కరించి, అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న మధ్యాహ్న భోజన పథకం, అల్పాహారానికి సంబంధించి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని అలాగే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. చదువు చెప్పిన అధ్యాపకులకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినిలు బాణాసంచా కాల్చి సంబరాలు కాలేజీలో చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు అందరూ విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్ ఎ సి పిలుపుతో భర్కత్‌పుర ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ ఆఫీస్ ముందు ధర్నా




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం (నేషనల్ యాక్షన్ కమిటీ) ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు, మంగళవారం హైదరాబాద్ భర్కత్‌పురలోని ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ ప్రాంతీయ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పలు కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ డిమాండ్లను పరిష్కరించాలని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ క్లెయిమ్‌ల పరిష్కారంలో ఆలస్యం, ఇుూా-95 పెన్షన్ సమస్యలు, ఈపిఓ సేవల లోపాలు వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. ఆన్‌లైన్ సేవల్లో సాంకేతిక సమస్యలు, సభ్యుల ఫిర్యాదులపై స్పందనలో ఆలస్యం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం, పాల్గొన్న ప్రతినిధులు రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్-2 కు మెమోరాండం సమర్పించారు. ఇందులో ఉద్యోగుల ప్రధాన సమస్యలు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి రామగుండం విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం తరఫున ఉపాధ్యక్షులు మంగళంపల్లి రామ్ నారాయణ పాల్గొన్నారు. కార్మిక సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరై తమ ఐక్యతను ప్రదర్శించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాల ద్వారా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీనుకెళ్లడవేంల కాష్యవుని నిర్వావాకులు తెలిపారు.



## ప్రియమైన నాన్నా...

- హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమాలు పాటించండి".. విద్యార్థుల భావోద్వేగ పోస్ట్ కార్డ్ లేఖలతో రోడ్డు భద్రతపై చైతన్యం
- వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి




జ్యోతి నగర్ ఎన్టీపీసీ ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ (అరైవ్ –అలైవ్ కార్యక్రమం లో భాగంగా బుధవారం విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అవసరంపై,



ట్రాఫిక్ నిబంధనలపై లేఖలు రాయించే ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థులు వారి లిప్రియమైన నాన్నగారికి, రోడుపై చాలా ప్రమాదాలు అవుతాయి. నాన్న హెల్మెట్ ధరించు మాకు తీసుకొనిరా. నాకు ఇంకా అమ్మకు కూడా హెల్మెట్ తీసుకు రా అని లేఖల ద్వారా విద్యార్థులు విజ్ఞప్తి చేశారులి. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.



## విషం కలిపిన బిస్కెట్లతో ఇద్దరు పిల్లలను చంపడానికి ప్రయత్నించిన ఇద్దరి అరెస్టు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 15:

విషం కలిపిన బిస్కెట్లను ఇద్దరు పిల్లలకు ఇచ్చి చంపడానికి ప్రయత్నించిన మం డలంలోని పొట్టిగుబ్బడితండాకు చెందిన భార్యభర్తలు బానోతు మమత, శ్రీనివాస్ ను పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా జనగామ ఫస్ట్ క్లాస్ న్యాయాధికారి జి.శశి నిదింతులకు 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధిం చారు. పోలీసుల కథనం ప్రకారం పొట్టిగుబ్బడితండాకు చెందిన బానోతు శ్రీనివాస్ తో అనితకు 2016లో వివాహం జరిగింది. వీరి దాంపత్య జీవితంలో ఇద్దరు మగ పిల్లలు జన్మించారు. ఇదిలాఉండగా బానోతు శ్రీనివాస్ దుబ్బతండాకు చెందిన ముడవత్ మమతను రెండవ వివాహం చేసుకున్నాడు. దీంతో గ్రామ పెద్ద మనుష్యులు శ్రీనివాస కు ఉన్నటువంటి 20 గుంటల భూమిని అనితకు జన్మించిన ఇద్దరు మగ పిల్లలు పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని తీర్మానించారు. అట్టి వ్యవసాయ భూమి లోనే అనిత వ్యవసాయం చేసుకుంటూ ఇద్దరు పిల్లలను పోషించుకుంటుంది. శ్రీనివాస్ తో పాటు అతడి రెండవ భార్య మమత ఎలాగైనా 20 గుంటల భూమిని దక్కించుకోవాలనే దురుద్దేశంతో ఇద్దరు కలిసి మండలంలోని ఒక తండాకు చెందిన వ్యకి కి ఫోన్ చేసి విషం కలిపిన బిస్కెట్లను తన ఇద్దరు పిల్లలు స్కూల్కు వెళ్లేటప్పుడు ఇవ్వాలని, అందుకు ప్రతిఫలంగా అతనికి కొంత డబ్బులు ఇస్తామని ఆశ చూపారు. దీంతో భయాందోళనకు గురైన సదరు వ్యక్తి బానోతు అనితకు వారు ఫోన్ లో తెలిపిన విషయాన్ని చెప్పాడు. దీంతో బానోతు అనిత తన భర్త శ్రీనివాస్, మమతపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎస్ఐ డి. నరేష్ ఇద్దరిపై కేసు నమోదు చేసి బానోతు శ్రీనివాస్, మమతను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా, జనగామ ఫస్ట్ క్లాస్ న్యాయాధికారి జి.శశి ఇద్దరు నిందితులను 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ కు పంపించారు.

# ఇంటర్‌లో ప్రతిభ చూపిన ప్రభుత్వ' విద్యార్థులకు శుభాకాంక్షలు

- విద్యా దానమే మహా దానం.
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన ఉచిత విద్య.
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలకు కృషి.
- సూర్యాపేట దశదిశ మార్చడమే నా లక్ష్యం.
- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి.
- మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.





సూర్యాపేట జిల్లా/టౌన్ /ఏప్రిల్15 (అక్షరం న్యూస్):–

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్ తో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాల కల్పనకు చర్యలు కృషి చేస్తానని తెలిపారు.

ముఖ్యంగా అదనపు తరగతి గదులు, లేబరేటరీ

ఇతర ఫర్నీచర్, అవసరమైన జాబితాను సిద్ధం చేసి అందజేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే ఉచితంగా నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్య అందుతుందని, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అత్యంత ఆధునికమైన లాబరేటరీలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానించి అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో తాటి ఉదయశ్రీ 980/1000, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ ఎల్ఎండి టీ దరావత్ సరిత 984/1000, ప్రథమ సంవత్సరంలోబైపిసి జనగాం శ్రీకర్ 431/440, హెచ్ ఈ సిఅమతుల్ రకుల్ షరియా 465/500 మార్కులు సాధించినందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వి భాను నాయక్,ప్రసాద్, వాసు, సైదులు,నవీన్ కుమార్, కృష్ణ, రవి ,లక్ష్మయ్య, గోపమని, లలిత,భాస్కర్, పున్నమ్మ ,చైతన్య ,స్వాతి, రమేష్ ,అరవింద్ ,శ్యాంసుందర్ రెడ్డి, అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది , మున్సిపల్ కౌన్సిలర్లు కొనతం రాజేష్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## మరణించినా ఆమె చూపు నిరంతరం సజీవం..!

- తల్లి నేత్రాలను దానం చేసిన కుటుంబం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



తల్లి మరణం కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చినా... ఆమె చూపును ఇతరులకు అందించాలనే ఉన్నత భావంతో ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ పరిధిలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన గోషిక పోషమ్మ (75) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం కన్నుమూశారు. తల్లిని కోల్పోయిన బాధలోనూ ఆమె నేత్రాలను దానం చేయాలని నిర్ణయించిన కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. పార్థీవ దేహాన్ని ఇంటికి తరలించిన అనంతరం, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో, అన్నపూర్ణ కాలనీలోని వారి నివాసంలో మృతురాలి కార్నియాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంది. పోషమ్మ నేత్రదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు కొడుకులు మల్లేష్–లక్ష్మీ, శంకరయ్య–లావణ్య, శ్రీనివాస్–అఖిల, కూతురు, అల్లుళ్లు రాయనర్సు–ఎల్లయ్య, పెద్దిరాజు–చంద్రయ్య, బుచ్చమ్మ–నారాయణ, మల్లమ్మ–రామచందర్‌ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు, వెల్ది కవిత అనంతరాములు, దేవి లక్ష్మీనర్సయ్య, గోలివాడ చంద్రకళ, తాడబోయిన రామన్న, శశికళ, రఘురామ్ అభినందించారు. అలాగే లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి. మల్లికార్జున్, రాజేందర్, బెనిగోపాల్ త్రివేది తదితరులు కుటుంబ సభ్యుల మానవతా దృక్పథాన్ని కొనియాడారు.

## తెలంగాణ ఉద్యమ నేత గుండేటి జన్మదిన వేడుకలు

ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 15(అక్షరం న్యూస్)



తెలంగాణ ఉద్యమ నేత గుండేటి ఐలయ్య యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి స్వామివారికి అభిషేకాలు అర్చనలు చేసిన నాయకులుజిల్లాలో ప్రసిద్ధి చెందిన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో, ఆలయ డైరెక్టర్ జంగం కొమురయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రతీక, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మిత్రులు, అనుచరులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారిని దర్శించుకుని, ఐలయ్య యాదవ్ పేరుమీద ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.అలాగే ఆలయంలో భక్తులకు స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో గుండేటి ఐలయ్య యాదవ్ పాత్ర అపారమని, ఉద్యమ కాలంలో ఎన్నో కష్టాలను భరించి ప్రజల కోసం పోరాడిన నిజమైన ఉద్యమ యోధుడని కొనియాడారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా, ఓదెల మండల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రజానాయకుడిగా అభివర్ణించారు.ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఆయన మరింత ఉన్నత పదవులు అలంకరించి, భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టి ప్రజాసేవను విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించి, సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని ప్రజల మధ్య అర్థవంతంగా జరుపుకోవడం విశేషం.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు జంగం కొమురయ్య, కందుల అశోక్ పటేల్, సతురి రాజేశం, తాత ఐలయ్య, కృష్ణా, ఓదెలు, చారలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డ్ అందుకున్న కొలుగూరి విజయ్ కుమార్



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ –:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన దళిత రత్న అవార్డ్ కార్యక్రమంలో మందమర్రి పట్టణానికి చెందిన దళిత, సామాజిక ఉద్యమ కారుడు కొలుగూరి విజయ్ కుమార్ కు దళిత రత్న బిరుదు ప్రధానం చేసారు. ఉత్సవాల కమిటీ కో చైర్మన్లు సుదర్శన్ బాబు మహేందర్ గార్లకు మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరు రాజకుమార్ లకు దళిత రత్న అవార్డు స్వీకరించిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దళిత రత్న అవార్డ్ అందుకున్న కొలుగూరి విజయ్ కుమార్ ను మందమర్రి పట్టణ కన్వీనర్ లెదర్ పార్కు సాధన చర్మకార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోతే స్వామి, ఏ. కొమురయ్య, మారుమల్ల లక్ష్మయ్య, గడ్డం సుదర్శన్, మందమర్రి కమిటీ బచ్చలి రాజనర్సు, ఆసంపల్లి రాయమల్లు, యు. రాఘవులు, చింతల రాజు, సుద్దాల జనార్ధన్, ఆవునూరు మల్లేష్, ప్రకాష్, శ్రీనివాస్, శివ లు అభినందించారు.

## ప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- గంగారం మండలం బిఆర్ఎస్లి లిపార్టీ అధ్యక్షులు ఇర్పలి లిసూరయ్యలి

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రిల్ 16(అక్షరం న్యూస్ )




గంగారం మండలం లోని యాసంగి మొక్కజొన్న పంట పూర్తయిన నేటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఇర్ప సూరయ్య ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో దళారులు వారికి నచ్చిన ధరలతో గిరిజన, గిరిజనేతర రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. దళారులను అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ అధికారులు వెంటనే స్పందించి మొక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు (పజలు తదితరులు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగం పై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృషి

- **ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు -- గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/14 ఏప్రిల్/ అక్షరం న్యూస్:


సుజాతానగర్ మండలం మర్రి తండ గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 99 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 65 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో పలువురు లబ్ధిదారుల



ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం, ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లేబర్ చార్జీలు ఎంత అవుతున్నాయి, అదనంగా లబ్ధిదారులు ఎంత మొత్తం వెచ్చిస్తున్నారు వంటి అంశాలపై ప్రశ్నించి సమగ్ర సమాచారం సేకరించారు. ఈ క్రమంలో మూడ్ మౌనిక, హాథిరాం, భూక్య అమల, భూక్య సునీత, భూక్య పంతులీ తదితర లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు. గ్రామంలో సుమారు 650 మంది జనాభా ఉండగా, వారిలో అధిక సంఖ్యలో తాపీ మేస్త్రీలు ఉన్నారని కలెక్టర్ గమనించారు. ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సహాయానికి అదనంగా లబ్ధిదారులు స్వంతంగా పెట్టుబడి పెట్టి, తామే స్వయంగా ఇళ్ల నిర్మాణంలో పాల్గొనడం ద్వారా లేబర్



ఖర్చులను తగ్గించుకుంటూ ఇళ్లను నిర్మించుకుంటున్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనల ప్రకారం జరుగుతోందో లేదో అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఇళ్ల విస్తీర్ణం, నిర్మాణ పరిమాణాన్ని అధికారులతో టేప్‌తో కొలిపించి నిర్ధారించారు. ఎలాంటి నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అన్ని నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పనుల పురోగతిపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, గృహ నిర్మాణ శాఖ ఏఈ లాల్ సాబ్, పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం

- **రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.**

మంచిర్యాల జిల్లా/మందమర్రి /ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ –:

చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మందమర్రి, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపాలిటీల కమిషనర్లు తుంగపిండి రాజలింగు, మారుతి ప్రసాద్, మురళీకృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ లతో కలిసి మందమర్రి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున ప్రజలకు అంతరాయం లేకుండా ప్రతి రోజు నీటిని సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని అ ది, కా ం ు ల న ు ఆదేశించారు. మందమర్రి మండల కేంద్రంలోని నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ దేవానంద్ లతో కలిసి సందర్శించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. టాంకామ్ ద్వారా విదేశాలలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, జర్మనీలో ప్రతి సంవత్సరం 5 లక్షల ఉద్యోగుల అవసరం ఉందని, ప్రతి సంవత్సరం 90 వేల వీసాలు జారీ చేసేందుకు ఆ దేశం ముందుకు వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అధునాతన సాంకేతిక కేంద్రాల (ఎ.టి.సి.)ద్వారా 25 వేల మంది యువతకు వివిధ కోర్సులలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 4 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని తెలిపారు.



టామ్ కామ్ ద్వారా 4 నెలల్లో జర్మన్ భాష నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో ఉపాధి కొరకు ప్రైవేటు ఏజెన్సీల మాటలు నమ్మి మోసపోవద్దని, విదేశాల్లో భారతీయ యువతకు విస్తృతమైన అవకాశాలున్నాయని, టాంకాం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించిందని, టామ్ కామ్ కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇదే తరహాలో అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాల నివారణ -- విద్యార్థులు మార్గదర్శకులుగా నిలవాలి

- **జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/15 ఏప్రిల్/ అక్షరం న్యూస్:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న “అరైవ్ -- అ లైవ్” కార్యక్రమంలో భాగంగా బుధవారం పాత కొత్తగూడెం హనుమాన్ బస్తీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అంకిత్ ఘనంగా ప్రారంభించారు. “రహదారుల భద్రత మన అందరి బాధ్యత” అనే నినాదంతో ప్రారంభమైన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రహదారుల భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడం అత్యంత కీలకమని అన్నారు . చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని అన్నారు.




విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధువులు, ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలనే విషయాన్ని గ ు ర ్ తు చే య ా ల ని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డు నియమాల పాటింపు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠశాలల్లో రోడ్డు భద్రతపై పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు



విద్యార్థులకు ప్రత్యేక అవగాహనా తరగతులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించాలన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ఈ ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతం గా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. “అరైవ్ -- అ లైవ్” కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ మధురవాణి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, కోఆర్డినేటర్ నాగశేఖరా శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెగా క్రికెట్ టోర్నమెంట్

- **యువత మత్తుకు దూరంగా ఉండాలి.**
- **మత్తు వదులు మైదానంలో అడుగు పెట్టు.**
- **పెద్దపల్లి నియోజకవర్గంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**
- **ముత్యాల నరేష్ ముదిరాజ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు**

పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ –:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు బుధవారం రోజున యువజన కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి వెంకటేష్ పాల్గొని ట్రాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యువత మద్యం మరియు గంజాయి వైపు వెళ్తూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని యువత క్రీడల్లో రాణించాలని అలాగే క్రీడల్లో పాల్గొని జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు అందుకోవాలని క్రీడల్లో కూడా ఉద్యోగాలు సాధించుకోవచ్చునని దీనిని స్ఫూర్తి గా తీసుకొని యువత ముందడుగు వేయాలని కోరారు. అనంతరం ఈ సందర్భంగా పెద్దపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్తు వదలండి మైదానంలోకి రండి అనే నినాదంతో యువత ముందుకు రావాలని



పిలుపునివ్వడంతో బుధవారం రోజున ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని యువత మైదానంలోకి వచ్చి క్రికెట్ ఆడే విధంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించుకోవడం పట్ల యువత చాలా సంతోషంగా ఉందాని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని క్రికెట్ క్రీడాకారులు ఈ టోర్నమెంట్ ద్వారా వారి నైపుణ్యాన్ని నిరూపించుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. యువత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా దూరంగా ఉండేలా ఈ క్రికెట్ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా పోలీస్ అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ లు, నియోజకవర్గ సర్పంచ్, ఉపసర్పంచ్ లు మరియు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిలు గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు,అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎంచర్ల తిరుమలేశ్ యాదవ్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఆయుభ్ భాయ్,అసెంబ్లీ కార్యదర్శి అభినయ్ గౌడ్, కోడపత్రి మధుకర్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు,ఓదెల మండల అధ్యక్షులు సిరిసెటి రాహుల్,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఒర్రె అజయ్ యాదవ్,జూలపల్లి మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి,పెద్దపల్లి మండల ఉపాధ్యక్షులు అరగొండ రాజ్ కుమార్,వెలిశాల రాకేష్ మరియు ఉపాధ్యక్షులు రాకేష్ యాదవ్,గుర్రాల వాసు,అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తహసిల్దార్ కు వినతి పత్రం



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)

మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బి.ఆర్ ఎస్ ఓదెల గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఓదెల తహసిల్దార్ దిరాజ్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మండలంలో దాదాపు 80 శాతం వరి కోతలు పూర్తి కావడం జరిగిందని ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు అవస్థలకు గురవుతున్నారని వచ్చినదానం వచ్చినట్టు రాశులుగా పోయడం వల్ల వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తహసిల్దార్ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బి.ఆర్ఎస్ అధ్యక్షులు పోలోజు రమేష్ బోడ కుంటి నరేష్ మాజీ మార్కెట్ డైరెక్టర్ చింతం వెంకటస్వామి ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం

- ఆర్థిక సహాయం చేసిన మచ్చ రమేష్



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్ )


ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన మా ఆర్నకొండ గ్రామానికి చెందిన బాసం సునీతబిస్వామి ల కూతురు అనుష్క విద్యార్థినికి పై చదువులకోసం మచ్చ రమేష్ 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మొదుంపెల్లి మహేష్,గడమల్ల గంగారం,కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డి,ఎల్లాల సంతోష్ రెడ్డి, పిట్ట కనకయ్య, బూస అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సభ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఏప్రిల్ 15: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ‘లో భాగంగా మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 9.30 గంటలకు మండల స్థాయిలో మండల సభ నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జీ ఎంపిడీవో టి. వెంకటేశ్వర్లు తెలిపారు. సమావేశానికి అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ





ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 15(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో ఉపాధి హామీ పనులను మరియు మొక్కల సంరక్షణ కేంద్రాన్ని సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ తో కలిసి పరిశీలించిన ఎంపీడీవో అనిల్ రెడ్డి ఈ సందర్భంగా ఎంపీడీవో అనిల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తగా ఉండాలని ఎండ తీవ్రతను బట్టి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ మరియు కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ మీటిలు ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# పాఠశాల ముందు రోడ్డు భద్రతకు సైన్‌బోర్డులు ఏర్పాటు చేసిన ఎస్ఐ దీకొండ రమేష్







ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)

పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ ఆధ్వర్యంలో వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు విశ్వభారతి విద్యానికేతన్ పాఠశాల ముందు రోడ్డు భద్రత, విద్యార్థుల రక్షణపై అవగాహన కల్పించేలా సైన్‌బోర్డులు ఏర్పాటు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, వాహనదారులు రహదారి నియమాలను పాటించి, పాఠశాల పరిసరాల్లో జాగ్రత్తగా వాహనాలు నడపాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ, పాఠశాలల ముందు అధిక వేగంతో వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల రాకపోకల సమయంలో వాహనదారులు వేగాన్ని తగ్గించి, జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. పాఠశాలల వద్ద ఏర్పాటు చేసిన సైన్‌బోర్డులు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ఉపయోగపడతాయని చెప్పారు. మైనర్ డ్రైవింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్ వంటి చర్యలు ప్రమాదకరమని, చట్టపరంగా శిక్షార్హమని హెచ్చరించారు. పాఠశాల పరిసరాల్లో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అందరూ సహకరించాలని, రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంను వశిష్ట స్కూల్ హెడ్మాస్టర్ ఎం.కిషన్ విశ్వ భారతి విద్యా నికేతన్ స్కూల్ హెడ్మాస్టర్ టి.సంతోష్ లు నిర్వహించారు.

## చిన్న జాగ్రత్త పెద్ద ప్రమాదాన్ని నివారిస్తుంది ఎస్సై దికొండ రమేష్





ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 15(అక్షరం న్యూస్)

పిల్లల రోడ్డు భద్రత రోజు సందర్భంగాపొత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం కస్తూర్బా పాఠశాలలో ‘అరైవ్-అలైవ్’ రోడ్స్ సేఫ్టీ కార్యక్రమం ఎస్ ఐ దీకొండ రమేష్ నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మానవహారాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దారు ధీరజ్ కుమార్ హాజరై రోడ్డు ప్రమాదాలు జరగకుండా భద్రత కోసం ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కేజీబీవీ స్కూల్లో పిల్లలకు ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు హెల్మెట్ యూస్ పై వారి తండ్రికి ఉత్తరం రాయించడం కార్యక్రమం మరియు మానవహారం ఏర్పాటు రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ అవసరమని ఇది ప్రతి ఒక్క విద్యార్థి కి అవగాహన కల్పించడం కోసమే ఇలాంటి కార్యక్రమం చేయడం జరిగిందనివిద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అవసరంపై, ట్రాఫిక్ నిబంధనలపై లేఖలు రాయించే ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపట్టబడింది. అని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థులు తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై లీటర్ల ద్వారా అవగాహన కల్పించాలని ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి తల్లి తండ్రి ఇద్దరు వాహనాలపై వెళు న్నప్పుడు హెల్మెంట్. పెట్టుకొని వెళ్లేందుకు అవగాహన కల్పించాలని అన్నారు చిన్న జాగ్రత్త తోనే పెద్ద ప్రమాదాన్ని నివారించవచ్చని తెలియజేశారుఅదేవిధంగా మైనర్లు వాహనాలు నడప రాదని నడిపితే కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు అంతే కాకుండా జరిమానా కూడా విధించబడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దిరాజ్ కుమార్ ఎస్సై దికొండా రమేష్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ కస్తూరి పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి తో పాటు విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి ఎస్సై దీకొండ రమేష్




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంపుల గ్రామంలో వారసంత కూరగాయల మార్కెట్లో రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు ఈ సందర్భంగా ఎస్సై దికొండ రమేష్ మాట్లాడుతూ గుంపుల గ్రామం ప్రజలు చాలా జాగ్రత్తగా చాలా ముందు చూపుతో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తున్నారని వార వారం జరిగే కూరగాయల మార్కెట్లో వ్యాపారులు ట్రాఫిక్ నియమాలు గొప్పగా పాటిస్తూ మార్గదర్శకాలకు ఉదాహరణగా నిలుస్తున్నారని మీరు మార్కెట్ ప్రాంగణంలో వాహనాలు సరైన చోట నిలిపివేయడం రోడ్డు మధ్య అడ్డంకులకు లేకుండా చూసుకోవడం అదేవిధంగా పాదచర్లకు ఇతర వాహనాలకు దారి ఇవ్వడం వంటి నియమాలు పాటిస్తున్నారని ఈ మార్కెట్లో 50 మంది కంటే ఎక్కువ మంది వ్యాపారాలు ప్రతి వారం ఈ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బంది జరగకుండా నివారిస్తున్నారని గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు మార్కెట్కు వచ్చే ప్రజలకుసౌకర్యం కల్పిస్తున్నారు ఇలాంటి చిన్న చిన్న చర్యలు పెద్ద మార్పులు తీసుకొస్తాయని అందరిలా సహకరిస్తే రోడ్డు రక్షణ మరింత మెరుగుపడుతుందని ఎస్సై తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచి తోపాటు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఎంపీ వంశీకృష్ణ చుట్టూ స్వార్థపరుల కోట

- మద్దికుంట మాజీ సర్పంచ్ సజ్జద్ తీరుపై బొంకురి కైలాసం నిప్పులు.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ -:

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం నిస్వార్థంగా పనిచేసిన కార్యకర్తలకు అవమానం జరుగుతోందని,కొందరు నాయకులు తమ స్వార్థం కోసం గోడలా మారి ఎంపీని కలవనీయకుండా అడ్డుకుంటున్నారని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆవేదన వ్యక్తం చేశారు. తురకల మద్దికుంట మాజీ సర్పంచ్ సజ్జద్ వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఈ మేరకు బుధవారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొంకురి కైలాసం మాట్లాడుతూ మంగళవారం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని వివరించారు. ఎంపీ వంశీకృష్ణను కలిసేందుకు ఉదయం 7 గంటల నుండే అంబేద్కర్ విగ్రహం వద్ద వేచి చూస్తున్న తనను,సజ్జద్ కావాలనే అడ్డుకున్నారని ఆరోపించారు. కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఎంపీ చేత పూలమాల వేయించి వెంటనే పంపించివేయడం తనను ఎంతగానో కలచివేసిందని అన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో మాదిగ సామాజిక వర్గానికి టికెట్ ఇవ్వాలని డిమాండ్ ఉన్నప్పటికీ, వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా 30 మందితో కమిటీగా ఏర్పడి పనిచేశానని, సొంత సామాజిక వర్గం వారిని కాదని మాల సామాజిక వర్గానికి చెందిన వంశీకృష్ణ కి అండగా నిలిచిన మొట్టమొదటి వ్యక్తిని తానేనని,మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబంపై ఉన్న గౌరవంతోనే తాను పనిచేస్తే,నేడు అదే మాదిగ కులస్తుల ముందు తనను అవమానించడం ఎంతవరకు సమంజసం అని కైలాసం ప్రశ్నించారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ యువ నాయకుడిగా ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని కోరుకుంటున్నానని, అయితే సజ్జద్ వంటి వారు తమ స్వార్థం కోసం నాయకులను ప్రజల నుంచి వేరు చేస్తున్నారని విమర్శించారు. నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలను దూరం చేస్తే పార్టీ నష్టపోతుందని, తనకు జరిగిన అవమానం మరెవ్వరికీ జరగకూడదని ఆయన పేర్కొన్నారు. అన్ని కులాల వారు ఇలాంటి స్వార్థపరుల తీరుపై అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు

## 'అక్షరం న్యూస్ ' కథనానికి అదిరిపోయే రెస్పాన్స్

- రంగంలోకి దిగిన మండల అధికారులులి
- నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు..
- కాంట్రాక్టర్‌పై చర్యలకు సిద్ధిమా లేకుంటే.



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 16(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని జంగవానిగూడెంలో పంచాయతీ భవన నిర్మాణం వివాదాస్పదంగా మారింది. ప్రజా ధనం దుర్వినియోగం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా నాసిరకం పనులకు తెరలేపారు. దీనిపై ‘స్వతంత్ర టీవీ’ ప్రత్యేక కథనం ప్రసారం చేయడంతో జిల్లా యంత్రాంగం ఉలిక్కిపడింది. కొందరు కాంట్రాక్టర్లు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. దానికి నిదర్శనమే జంగవానిగూడెం పంచాయతీ భవన నిర్మాణం. భవనం పూర్తికాకముందే వేసిన సజ్జలు కుప్పకూలుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సిమెంట్, ఇసుక మిశ్రమంలో భారీగా అవకతవకలు జరిగాయని, ఇనుము వినియోగంలోనూ నాణ్యత పాటించలేదని, తలుపులు, కిటికీలు పాతవి బిగించారని ఆరోపణలు వస్తున్నాయని... ఈ అక్రమ జాతరపై ‘స్వతంత్ర టీవీ’ గ్రౌండ్ రిపోర్ట్ అందించిన వెంటనే స్పందించిన మండల అధికారులు ఈరోజు గ్రామానికి చేరుకున్నారు. నిర్మాణంలో ఉన్న భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కూలిపోయిన సజ్జలను, గోడల పగుళ్లను చూసి అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అలాగే భవన నిర్మాణం చేసే మేస్త్రి ని మార్చాలని... ఆదేశించినట్లు తెలుస్తుంది. అదంతా సరే కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి... అధికారుల విచారణ:లి ఎంపీడీఓ మరియు ఇంజనీరింగ్ అధికారులు నమూనాలను సేకరించారు. అధికారులు పర్యవేక్షణ చేసి వెళ్లడమే కాకుండా, విచారణను వేగవంతం చేసి నాణ్యత లేని నిర్మాణాన్ని కూల్చివేసి, తిరిగి పటిష్టంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జంగవానిగూడెం ప్రజలు కోరుతున్నారు.

# రాత్రి పూట తినే సమయాన్ని కాస్త మారిస్తే చాలు..

- **ఎంతో మేలు జరుగుతుంది.. వెల్లడించిన సైంటిస్టులు..**

రక్తపోటు, రక్తంలో అధిక చక్కెర స్థాయిలు ప్రస్తుతం చాలా సాధారణ సమస్యలుగా మారాయి. World Health Organization (WHO) ప్రకారం, 2024 నాటికి ప్రపంచవ్యాప్తంగా 30-79 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న సుమారు 1.4 బిలియన్ మంది హైపర్‌టెన్షన్ తో బాధపడుతున్నారని వెల్లడైంది. అలాగే 2022లో దాదాపు 830 మిలియన్ మంది డయాబెటిస్ తో జీవిస్తున్నారని తేలింది. కాబట్టి ఈ రెండు సమస్యలను నియంత్రించడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ఇటీవల చేపట్టిన ఓ కొత్త అధ్యయనం ప్రకారం, నిద్రకు కనీసం మూడు గంటల ముందు తినడం ఆపితే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడే అవకాశం ఉంది. ఈ అధ్యయనం Northwestern University పరిశోధకులు నిర్వహించి, Arteriosclerosis, Thrombosis, and Vascular Biology అనే జర్నల్‌లో ప్రచురించారు.

### కేవలం తినే సమయాన్ని మారిస్తే చాలు..

శరీరం సర్కేడియన్ రిథమ్ అనే సహజ జీవ గడియారాన్ని అనుసరిస్తుంది. ఇది నిద్ర, మెటబాలిజం, గుండె పనితీరు, హార్మోన్ విడుదల వంటి ప్రక్రియలను నియంత్రిస్తుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల ఈ వ్యవస్థ దెబ్బతింటుంది. ఎందుకంటే ఆ సమయంలో శరీరం విశ్రాంతి తీసుకుని మరమ్మత్తు పనులు చేయాలి. కానీ తినడం వల్ల జీర్ణక్రియ కొనసాగుతుంది. దీంతో రక్తపోటు పెరగడం, రక్తంలో చక్కెర నియంత్రణ తగ్గడం జరుగుతుంది. ఈ అధ్యయనంలో పాల్గొన్నవారిని నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపమని, లైట్లు తగ్గించాలని, రాత్రి 13 నుంచి 16 గంటల వరకు ఉపవాసం ఉండేలా సూచించారు. కేలరీలు తగ్గించకుండా కేవలం తినే సమయాన్ని మార్చడం ద్వారా గుండె, మెటబాలిక్ ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా మధ్య వయస్సు, వృద్ధులలో ఇది ఎక్కువ ప్రయోజనం చూపించింది. శరీరంలోని సహజ నిద్ర-జాగరణ రిథమ్‌కు అనుగుణంగా ఉపవాస సమయాన్ని అమలు చేస్తే గుండె, మెటబాలిజం, నిద్ర మధ్య సమన్వయం మెరుగుపడి గుండె ఆరోగ్యం కూడా రక్షించబడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు.



### రక్తపోటు, హార్ట్ రేట్‌లలో మెరుగుదల..

ఈ పరిశోధనలో 36 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న 39 మంది పెద్దలను పాల్గొనేలా చేశారు. వీరికి డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం కూడా ఉంది. వీరిని రెండు గ్రూపులుగా విభజించి ఈ పరిశోధనలు చేశారు. ఒక గ్రూపు వారిని రాత్రి 13-16 గంటలు ఉపవాసం ఉండేలా, మరో గ్రూపు వారిని 11-13 గంటలు ఉపవాసం ఉండేలా చూశారు. రెండు గ్రూపుల వారూ నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపి, లైట్లు తగ్గించమని సూచించారు. ఈ పరిశోధనల ప్రకారం వారిలో రాత్రి సమయంలో రక్తపోటు 3.5% వరకు తగ్గింది. అలాగే రాత్రి సమయంలో హార్ట్ రేట్ 5% వరకు తగ్గింది. తద్వారా ఇది గుండెపై ఒత్తిడిని కూడా తగ్గించింది. వీటితో పాటు పరిశోధనల్లో పాల్గొన్న వారిలో రక్తంలో చక్కెర నియంత్రణ మెరుగుపడింది. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరిగింది. రాత్రి సమయంలో కార్టిసాల్ హార్మోన్ తగ్గి మెటబాలిజం సమతుల్యం అయ్యింది.

### రాత్రిపూట తేలికైన ఆహారం తినాలి..

పరిశోధకుల ప్రకారం, నిద్రకు అనుగుణంగా ఉపవాస సమయాన్ని పెంచడం అనేది గుండె, మెటబాలిక్ ఆరోగ్యాన్ని మెరుగుపరచే సులభమైన జీవనశైలి మార్పుగా ఉపయోగపడుతుంది. ఇక ఈ అధ్యయనంలో 39 మంది మాత్రమే పాల్గొన్నారు. ఇది 7.5 వారాల పాటు మాత్రమే కొనసాగింది. పాల్గొన్నవారిలో ఎక్కువమంది మహిళలే ఉన్నారు. అందువల్ల మరింత పెద్ద స్థాయి పరిశోధనలు అవసరం. అలాగే షిఫ్ట్‌లో పనిచేసేవారు లేదా తినే అలవాట్ల సమస్యలున్నవారికి ఈ పద్ధతి సరిపోకపోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇక 3 గంటల నియమాన్ని పాటించే విధానాన్ని కూడా నిపుణులు తెలియజేస్తున్నారు. రాత్రి 10 గంటలకు నిద్రపోతే, సాయంత్రం 7 గంటలలోపే భోజనాన్ని తీసుకోవడం పూర్తి చేయాలి. తేలికైన ఆహారం తీసుకోవడం మంచిది. పప్పు, పనీర్ కూర, గ్రిల్ చేసిన చికెన్, సలాడ్ వంటి ఆహారాన్ని తీసుకోవాలి. నిద్రకు మూడు గంటల ముందు నుండే లైట్ల వెలుతురు తగ్గించాలి. మొబైల్, స్క్రీన్ ఉపయోగం తగ్గించాలి. గోరువెచ్చని నీరు లేదా హెర్బల్ టీ వంటి వాటిని తాగడం మంచిది.

అలాగే వీకెండ్స్‌లో కూడా అదే నిద్ర సమయాన్ని పాటించాలి. బయటకు వెళితే ముందుగానే భోజనం చేయడం లేదా తేలికైన స్నాక్స్, గింజలు వంటి వాటిని తీసుకెళ్లడం చేయాలి. నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపడం వంటి చిన్న అలవాటు మార్పు కూడా రక్తపోటు, రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుందని, ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉపయోగపడే సులభమైన జీవనశైలి మార్పుగా భావించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# బ్లాక్ హెడ్స్ సమస్య ఉన్నవారు ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించాలి..!



చాలా మంది ఎదుర్కొనే వివిధ రకాల చర్మ సమస్యల్లో బ్లాక్‌హెడ్స్ కూడా ఒకటి. ఇది చాలా సాధారణమైన చర్మ సమస్య అని చెప్పవచ్చు. ఆయిల్ చర్మం ఉన్న వారిలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. సాధారణంగా ముక్కు, గడ్డం, నుదురు ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. చర్మపు రంధ్రాలు అధిక ఆయిల్, మృత కణాలు, ధూళితో మూసుకుపోయినప్పుడు బ్లాక్‌హెడ్స్ ఏర్పడతాయి. వైట్‌హెడ్స్‌లా కాకుండా బ్లాక్‌హెడ్స్ చర్మం పైభాగంలో ఓపెన్‌గా ఉంటాయి. రంధ్రాల్లో చిక్కుకున్న పదార్థం గాలిలోని ఆక్సిజన్‌తో ప్రతిచర్యకు లోనై నలుపు రంగులోకి మారుతుంది. ఈ పరిస్థితిని వైద్యపరంగా ూఎఅవ అని అంటారు. తీవ్రమైన బ్లాక్‌హెడ్స్ తో బాధపడే వారు తప్పకుండా చర్మ వైద్యులను సంప్రదించాల్సి ఉంటుంది. అయితే కొన్ని సహజ చిట్కాలను ఉపయోగించి కూడా బ్లాక్ హెడ్స్ ను తొలగించుకోవచ్చు. బ్లాక్‌హెడ్స్ ను తగ్గించే కొన్ని సహజ చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### తేనె, నిమ్మరసం మాస్క్..

తేనె, నిమ్మకాయ మాస్క్ ను ఉపయోగించి బ్లాక్ హెడ్స్ ను తొలగించుకోవచ్చు. తేనెలో సహజ యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. నిమ్మకాయలో మృదువైన ఎక్స్‌ఫోలియేటింగ్ ఆమ్లాలు ఉంటాయి. ఇవి మృత చర్మ కణాలను తొలగించడంలో సహాయపడతాయి. ఈ మాస్క్ ను తయారు చేసుకోవడానికి ఒక టీ స్పూన్ తేనెలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతాల్లో సున్నితంగా రాయాలి. దీనిని 10-15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఈ మాస్క్ చర్మ రంధ్రాలను శుభ్రపరచి ఆయిల్ పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. అయితే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు నిమ్మరసాన్ని జాగ్రత్తగా ఉపయోగించాలి. అలాగే ముఖానికి ఆవిరి పట్టడం ద్వారా రంధ్రాల్లో చిక్కుకున్న మలినాలను తొలగిపోతాయి. నీటిని మరిగించి, ముఖానికి సురక్షిత దూరంలో 5 నుంచి 10 నిమిషాలు ఆవిరి తగిలేలా ఉండాలి. వేడి వల్ల చర్మం మృదువుగా మారి రంధ్రాలు తెరుచుకుంటాయి. తర్వాత మృదువుగా ముఖం శుభ్రం చేసుకోవడం వల్ల బ్లాక్‌హెడ్స్ తొలగిపోతాయి. అయితే ఎక్కువసార్లు స్టీమ్ చేయడం చర్మానికి ఇబ్బంది కలగవచ్చు.

### బేకింగ్ సోడా..


అలాగే బేకింగ్ సోడాను ఉపయోగించి కూడా బ్లాక్‌హెడ్స్ ను తొలగించుకోవచ్చు. కొద్దిగా బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్ట్‌లా తయారు చేయాలి. ఈ పేస్ట్ ను బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతాల్లో రాసి మృదువుగా ఒక నిమిషం పాటు మసాజ్ చేసి, తర్వాత నీటితో కడగాలి. ఇలా చేయడం వల్ల బ్లాక్ హెడ్స్ ను నుండి ఉపశమనం కలుగుతుంది. బేకింగ్ సోడా కొంచెం గరుకుగా ఉండే అవకాశం ఉంది కాబట్టి ఎక్కువగా ఉపయోగించకూడదు. అలోవెరా జెల్ కూడా బ్లాక్ హెడ్స్ ను తొలగించడంలో సహాయపడుతుంది. అలోవెరా చర్మాన్ని శాంతింపజేసే, తేమను అందించే లక్షణాలను కలిగి ఉంటుంది. తాజా అలోవెరా జెల్‌ను ముఖానికి రాసి 10-15 నిమిషాల తర్వాత కడగాలి. ఇది చర్మంలోని ఆయిల్‌ను తగ్గించి రంధ్రాలు మూసుకుపోకుండా సహాయపడుతుంది. గ్రీన్ టీని ఉపయోగించి కూడా బ్లాక్ హెడ్స్ తొలగిపోయేలా చేయవచ్చు. తడి గ్రీన్ టీ ఆకుల్లో కొద్దిగా నీరు లేదా తేనె కలిపి ముఖంపై రాసి మృదువుగా మసాజ్ చేయాలి. ఇది చర్మంపై ఉన్న మలినాలను తొలగించి చర్మాన్ని తాజాగా ఉంచుతుంది.

### ఈ జాగ్రత్తలు కూడా అవసరమే..

ఈ చిట్కాలను ఉపయోగించి సులభంగా బ్లాక్ హెడ్స్ తొలగిపోయేలా చేయవచ్చు. వీటితో పాటు రోజుకు రెండు సార్లు ముఖం శుభ్రం చేసుకోవడం, చీశీఅ-ఛిశీఎవసశీ-స్రవఅఒ స్కిన్‌కేర్ ఉత్పత్తులు ఉపయోగించడం, తరచుగా మృదువుగా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడం, తగినంత నీరు తాగడం వంటివి చేయడం వల్ల కూడా బ్లాక్ హెడ్స్ రాకుండా ఉంటాయి. అయితే బ్లాక్ హెడ్స్ సమస్యతో బాధపడే వారు వాటిని బలంగా రుద్దడం చేయకూడదు. ఇలా చేయడం వల్ల చర్మానికి నష్టం కలగడంతో పాటు చర్మంపై మచ్చలు ఏర్పడే అవకాశం కూడా ఉంది. ఇటువంటి సహజ చిట్కాలను ఉపయోగించి చాలా సులభంగా బ్లాక్ హెడ్స్ సమస్య నుండి బయటపడవచ్చు. అయితే ఈ సమస్య తీవ్రంగా ఉన్న వారు చర్మ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఏయే అనారోగ్య సమస్యలు ఉన్నవారు చియా విత్తనాలను తీసుకోకూడదు..

చిన్నగా ఉన్నప్పటికీ చియా గింజలు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. ఆరోగ్యకరమైన డైట్‌లో భాగంగా వీటిని తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. చియా గింజల్లో ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియతో పాటు జీర్ణవ్యవస్థ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. వీటిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి వాపును తగ్గించడంలో సహాయపడతాయి. చియా గింజలు నీటిని తమ బరువుకు 10-12 రెట్లు వరకు పీల్చుకుంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. అలాగే ఎక్కువసేపు పొట్ట నిండిన భావన కలిగించి బరువు నియంత్రణకు కూడా సహాయపడతాయి.




### మింగడంలో ఇబ్బంది ఉంటే..

అయితే చియా గింజలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ ఇవి అందరికీ సరిపోవు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని జాగ్రత్తగా తీసుకోవాలి లేదా పూర్తిగా నివారించడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఎటువంటి సమస్యలతో బాధపడే వారు చియా గింజలు తీసుకునే విషయంలో జాగ్రత్త వహించాలో ఇప్పుడు తెలుసుకుందాం. చియా గింజలు నీటిలో నానబెట్టినప్పుడు పరిమాణంలో పెరుగుతాయి. మింగడంలో ఇబ్బంది ఉన్నవారికి లేదా ఆహార నాళం సన్నగా ఉన్నవారికి ఇవి ప్రమాదకరంగా మారవచ్చు. అలాగే పొడిగా తింటే అరుదుగా ఆహారనాళం బ్లాక్ అయ్యే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఎప్పుడూ ముందుగా నీటిలో నానబెట్టే తినాలి..

## జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండి సరిగ్గా పనిచేయాలంటే..

- **ఈ ఆహారాలను రోజూ తీసుకోవాలి..**



ఫైబర్ శరీరానికి చాలా అవసరం. జీర్ణవ్యవస్థకు ఫైబర్ ఒక రాజు వంటిది అని చెప్పవచ్చు. కానీ అన్ని ఫైబర్‌లు ఒకేలా ఉండవు. ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరంతో పాటు అజీర్తి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కనుక కడుపుకు ఇబ్బంది లేకుండా, కడుపు ఉబ్బరం రాకుండా, శరీరానికి స్థిరమైన శక్తిని ఇచ్చే అధిక ఫైబర్ ఉన్న స్నాక్స్ తీసుకోవడం మంచిది అని వైద్యులు చెబుతున్నారు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు చాలా మందిలో సాధారణంగా కనిపిస్తాయి. అలాంటి వారు ఈ స్నాక్స్ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అమెరికన్ డైటరీ గైడ్‌లైన్స్ ప్రకారం, రెండు సంవత్సరాల పైబడిన వ్యక్తులు రోజుకు తీసుకునే ప్రతి 1,000 కేలరీలకు సుమారు 14 గ్రాముల ఫైబర్ తీసుకోవాలి. 12 నెలల నుంచి 23 నెలల మధ్య ఉన్న పిల్లలకు రోజుకు 19 గ్రాముల ఫైబర్ ఇవ్వాలి. ఫైబర్ ఆరోగ్యానికి చాలా అవసరం అయినప్పటికీ, అధిక ఫైబర్ ఉన్న ప్రతి ఆహారం సులభంగా జీర్ణం అవ్వాలని లేదు. కనుక తరచూ కడుపు ఉబ్బరం వంటి సమస్యలతో బాధపడే వారు జీర్ణ ఆరోగ్యానికి సహాయపడే విత్తనాలు, గింజలు, సంపూర్ణ ధాన్యాలు, పండ్లు తీసుకోవడం మంచిది. ఫైబర్ అధికంగా ఉండడంతో పాటు కడుపు ఉబ్బరాన్ని తగ్గించి జీర్ణ వ్యవస్థకు మేలు చేసే కొన్ని ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.


### విత్తనాలు, గింజలు..

గుమ్మడికాయ గింజలు, సబ్జా గింజలు, పొడి చేసిన అవిసె గింజలు, చియా గింజలు వంటి వాటిలో ఫైబర్ అధికంగా ఉండడంతో పాటు వీటిని తీసుకోవడం వల్ల పొట్ట ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. అలాగే కొన్ని రకాల గింజల్లో ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ సులభంగా జీర్ణమవుతాయి. వాల్‌నట్స్, డ్రై రోస్టెడ్ పల్లీలు, మఖానా వంటివి సులభంగా జీర్ణమవ్వడంతో పాటు వీటిలో ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. అలాగే బటర్, నెయ్యి వంటివి వేయకుండా ఎయిర్ పాప్ చేసిన పాప్ కార్న్ వంటి స్నాక్స్ కూడా తీసుకోవచ్చు. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉండడంతో పాటు సులభంగా జీర్ణమవుతాయి. అదే విధంగా స్ప్రౌటెడ్ బ్రెడ్, సవర్డో బ్రెడ్, స్టీల్-కట్ ఓట్స్ వంటి సంపూర్ణ ధాన్యాలతో చేసిన ఆహారాలు కూడా జీర్ణవ్యవస్థకు అనుకూలంగా ఉండడంతో పాటు శరీరానికి ఎక్కువసేపు శక్తిని అందిస్తాయి. టెంపెహ్, ఫర్మ్ లేదా ఎక్స్‌ట్రా-ఫర్మ్ టోఫు వంటి మొక్క ఆధారిత ప్రోటీన్ ఆహారాలు సంతృప్తికరమైనవి. ఇవి తక్కువ ఉబ్బరాన్ని కలిగిస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే డైట్‌తో కలిపి తింటే కడుపుకు తేలికగా ఉంటుంది.

### పండ్లు, కూరగాయలు..

ఇక పండ్లు, కూరగాయలు సులభంగా జీర్ణం అవ్వడంతో పాటు అధిక ఫైబర్ ను కలిగి ఉంటాయి. ఉడికించిన క్యారెట్, బ్లూబెరీస్, స్ట్రాబెరీస్, రాస్ప్‌బెరీస్, కివీ పండు, ఆరెంజ్, మాండరిన్, కొంచెం పచ్చగా ఉన్న అరటిపండు, బొప్పాయి వంటి ఆహారాలు సులభంగా జీర్ణమవ్వడంతో పాటు కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. ఇటువంటి ఆహారాల్లో ఫైబర్ ఎక్కువగా ఉండడంతో పాటు పొట్టకు కూడా తేలికగా ఉంటాయి. కడుపు ఉబ్బరంతో పాటు ఇతర జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడే వారు సులభంగా జీర్ణమవ్వడంతో పాటు ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలను గట్ ఫ్రెండ్లీ స్నాక్స్ ను ఎంచుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

## సీజన్ మారుతోంది..



ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సీజనల్ మార్పులు కూడా జరుగుతున్నాయి. ఈ వాతావరణం కొంత ఆనందంగా అనిపించినప్పటికీ, అదే సమయంలో పోలెన్ (పువ్వుల రేణువులు), బూజు, దుమ్ము వంటి అలెర్జీలు పెరుగుతాయి. ఇవి సీజనల్ అలెర్జీలను కలిగిస్తాయి. దీనిని అలర్జిక్ రైనిటిస్ (Hay Fever) అని కూడా అంటారు. గాల్లో ఉన్న అలెర్జీ కారకాలు కళ్లలో, ముక్కులో, గొంతులోకి వెళ్లినప్పుడు శరీరం అలెర్జిక్ ప్రతిచర్యను చూపిస్తుంది. ఈ సమయంలో పోలెన్ ఎక్కువగా ఉండటం వల్ల అలెర్జీలు ఎక్కువగా కనిపిస్తాయి. కాబట్టి సీజన్ మార్పుల సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు. సీజనల్ మార్పుల సమయంలో అలెర్జీలను నివారించడానికి కొన్ని చిట్కాలను పాటించడం చాలా అవసరమని కూడా వారు చెబుతున్నారు. సీజనల్ మార్పుల సమయంలో అలర్జీల నుండి ఎవరిని వారు కాపాడుకోవడానికి పాటించాల్సిన కొన్ని చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.


### ఉదయం పూట ఎక్కువ..

సీజన్ మార్పుల సమయంలో పుప్పొడి స్థాయిలను ట్రాక్ చేయడం చాలా ముఖ్యం. ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు చెట్ల పుప్పొడి ఎక్కువగా పెరుగుతుంది. సాధారణంగా పోలెన్ స్థాయిలు ఉదయం ఎక్కువగా ఉంటాయి, మధ్యాహ్నం వరకు కొనసాగి సాయంత్రం తగ్గుతాయి. పోలెన్ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లడం తగ్గించి, అది తగ్గిన తర్వాతే బయటకు వెళ్లి పనులు చేసుకోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. అలాగే కిటికీలు తెరిచి ఉంచితే అలెర్జీ కారకాలు ఎక్కువగా ఇంట్లోకి వస్తాయి. కాబట్టి పోలెన్ ఎక్కువగా ఉన్న కాలంలో కిటికీలు మూసి ఉంచాలి. గది చల్లగా ఉండటానికి ఫ్యాన్లు లేదా ఎయిర్ కండిషనర్ ఉపయోగించండి. కారులో ప్రయాణిస్తున్నప్పుడు కూడా కేబిన్ ఫిల్టర్ ఉపయోగించి, వెంటిలేషన్ మూసి ఉంచడం మంచిది.

### హెపా ప్యూరిఫైర్‌లు అయితే బెటర్..

అలాగే పోలెన్ చాలా సులభంగా జుట్టు, చర్మం, కనుబొమ్మలు, బట్టలపై అంటుకుంటుంది. కనుక బయట నుంచి ఇంటికి వచ్చిన వెంటనే గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. ముఖం, తల బాగా శుభ్రం చేసుకోవాలి. ముక్కులో సలైన్ స్ప్రే వాడితే సైనస్‌లు శుభ్రపడతాయి. బయట వేసుకున్న దుస్తులను వెంటనే ఉతుక్కోవడం మంచిది. అదే విధంగా ఎజూూా ఎయిర్ ప్యూరిఫైయర్లను ఉపయోగించాలి. ఇవి చాలా చిన్న పోలెన్ కణాలను కూడా (0.3 మైక్రాన్ వరకు) గ్రహించి గాలిని శుభ్రం చేస్తాయి. బెడ్‌రూమ్, లివింగ్ ఏరియాలో వీటిని ఉంచి రోజంతా ఉపయోగిస్తే మంచిది. డీహ్యూమిడిఫైయర్ ఉపయోగించి గదిలో తేమను 50% కంటే తక్కువగా ఉంచితే అలెర్జీలు తగ్గుతాయి.

# వేగంగా పెరుగుతున్న ఫ్యాటీ లివర్ సమస్య..



**ఆహారంలో మార్పులు చేసుకోవడం అవసరం..**

ఫ్యాటీ లివర్ అంటే లివర్ కణాల్లో కొవ్వు ఎక్కువగా పేరుకుపోవడం. ఇది భారత్‌లో వేగంగా పెరుగుతున్న అనారోగ్య సమస్యల్లో ఒకటి. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లు, వ్యాయామం చేయకపోవడం, మద్యపానం వంటి వాటిని ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ఫ్యాటీ లివర్ సమస్యను సరైన సమయంలో నియంత్రించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. అయితే సరైన ఆహారం, జీవనశైలి మార్పులతో ఈ సమస్యను నియంత్రించవచ్చు. ఫ్యాటీ లివర్ సమస్య తగ్గడానికి సహాయపడే ఉత్తమ ఆహారాలను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా సమస్య తగ్గడంతో పాటు కాలేయ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు చెబుతున్నారు. ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించి కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కొన్ని ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### లివర్ ఎంజైమ్‌లు తగ్గేందుకు..

రోజుకు మూడు కప్పులు బ్లాక్ కాఫీ చక్కెర లేకుండా తాగడం వల్ల లివర్ ఎంజైమ్ స్థాయిలు తగ్గుతాయి. లివర్ ఎంజైమ్ స్థాయిలను తగ్గించడంలో కాఫీ సహాయపడుతుంది. అలాగే లివర్ వాపు, ఫైబ్రోసిస్, సిరోసిస్ ప్రమాదాన్ని కూడా కాఫీ తగ్గిస్తుంది. కాఫీలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫినాల్స్ లివర్ కణాలను రక్షించడంలో దోహదపడతాయి. బ్లూబెర్రీ, రాస్ప్‌బెర్రీ, స్ట్రాబెర్రీ వంటి పండ్లలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫినాల్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఈ పండ్లను రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకోవడం ద్వారా ఆక్సీకరణ ఒత్తిడి తగ్గి దీర్ఘకాలిక కాలేయ వ్యాధుల బారిన పడకుండా ఉంటారు.

### లివర్‌లో కొవ్వు తగ్గాలంటే..

అలాగే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు , పాలీఫినాల్స్ ఉంటాయి. ఇది లివర్‌లో కొవ్వు తగ్గించడంలో, మెటాబాలిజం మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అదే విధంగా బాదం, అక్రోట్, పిస్తా వంటి నట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. రోజూ వీటిని తగిన మోతాదులో తీసుకోవడం ద్వారా మెటాబాలిక్ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఫ్యాటీ లివర్ ప్రమాదం కూడా తగ్గుతుంది.

### ఆకుకూరలు, కూరగాయలు..

ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించడంలో ఆకుకూరలు, కూరగాయలు కూడా ఎంతో సహాయపడతాయి. ఆకుకూరలు లివర్‌లో కొవ్వు పేరుకుపోవడాన్ని, వాపులను తగ్గిస్తాయి. పాలకూర, కేల్, బ్రోకలీ, క్యాబేజీ, కాలిఫ్లవర్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి ఆహారాలను తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్ సమస్య తగ్గడంతో పాటు కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇక ఫైబర్, మొక్క ఆధారిత ప్రోటీన్, నెమ్మదిగా జీర్ణమయ్యే కార్బోహైడ్రేట్స్‌కు మంచి మూలం. ఫైబర్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచి గట్ మైక్రోబయోమ్‌ను (మంచి బ్యాక్టీరియా) బలోపేతం చేస్తుంది. ఇది ఫ్యాటీ లివర్ నియంత్రణకు ఉపయోగపడుతుంది. వీటితో పాటు బీట్‌రూట్ ను తీసుకోవడం ద్వారా కూడా ఈ సమస్య నుండి సులభంగా బయటపడవచ్చు. బీట్‌రూట్‌లో ఫైబర్, నైట్రేట్స్, బెటలైన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి లివర్ పనితీరును మెరుగుపరచడంలో, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఈ విధంగా చిన్న చిన్న ఆహారపు మార్పులు రోజువారీ జీవనశైలిలో చేర్చుకుంటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించుకోవచ్చు.

# చర్మం యవ్వనంగా ఉండాలని వీటిని తీసుకుంటున్నారా.. అయితే జాగ్రత్త..



ఇటీవలి కాలంలో కొల్లాజెన్ సప్లిమెంట్లు చాలా ప్రాచుర్యం పొందాయని చెప్పవచ్చు. మెరిసే చర్మం, బలమైన జుట్టు, గోర్లు, కీళ్ల ఆరోగ్యం కోసం వీటిని చాలా మంది ఉపయోగిస్తున్నారు. కానీ కొల్లాజెన్ పౌడర్లు, డ్రింక్స్ లేదా క్యాప్సూల్స్ వాడే ముందు వాటి ప్రయోజనాలు, ప్రమాదాల గురించి తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. కొల్లాజెన్ అనే ప్రోటీన్ ను శరీరం సహజంగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం, ఎముకలు, టెండన్స్, కార్టిలేజ్ నిర్మాణాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకునే ముందు కొన్ని ప్రమాదాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. మెరైన్ కొల్లాజెన్ (చేపల నుండి పొందేది) తరచుగా చేపల వాసన లేదా రుచి కలిగి ఉంటుంది. ఇది చాలా మందికి ఇష్టం లేకపోవచ్చు. అలాగే కొందరికి అలర్జీ రియాక్షన్లు కూడా కలగవచ్చు.

### జీర్ణ సమస్యలు, చర్మ సమస్యలు వచ్చే అవకాశం..

వయస్సు పెరిగే కొద్దీ సహజ కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీనివల్ల ముడతలు, కీళ్ల నొప్పి, చర్మం వదులుగా అవ్వడం జరుగుతుంది. అందుకే చాలా మంది కొల్లాజెన్ సప్లిమెంట్లను ఉపయోగిస్తూ ఉంటారు. కానీ ఇవి పూర్తిగా సురక్షితమైనవి కావని నిపుణులు చెబుతున్నారు. కొల్లాజెన్ సప్లిమెంట్లను ఉపయోగించడం ద్వారా కొన్ని సమస్యలు కూడా కలుగుతాయని వారు చెబుతున్నారు. కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకున్న తర్వాత కొందరికి కడుపు ఉబ్బరం, కడుపు నిండుగా అనిపించడం, హార్ట్‌బర్న్, వాంతులు వంటి సమస్యలు రావచ్చు. ఇవి సాధారణంగా తేలికపాటి సమస్యలే అయినప్పటికీ అసౌకర్యంగా ఉంటాయి. ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఈ సమస్యలు మరింత ఎక్కువగా కనిపించవచ్చు. కొల్లాజెన్ ఉత్పత్తులు కొందరిలో అలర్జీలను కూడా కలిగిస్తాయి. కొల్లాజెన్ సప్లిమెంట్లు సాధారణంగా జంతు ఉత్పత్తుల నుంచి తయారు అవుతాయి. ముఖ్యంగా చేపలు లేదా షెల్‌ఫిష్ నుంచి తీసే మెరైన్ కొల్లాజెన్ వలన సీఫుడ్ అలర్జీ ఉన్నవారికి ప్రమాదం ఉంటుందని చెప్పవచ్చు. వీటిని ఉపయోగించడం వల్ల దురద, చర్మంపై దద్దుర్లు, గొంతులో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

### ప్రోటీన్ మోతాదు పెరిగే ప్రమాదం..


అలాగే తయారీ విధానం, ముడి పదార్థాన్ని బట్టి కొల్లాజెన్ సప్లిమెంట్లలో కొద్దిగా భారీ లోహాలు ఉండే అవకాశం ఉంది. మంచి బ్రాండ్లు భద్రతా ప్రమాణాలు పాటించినప్పటికీ, నాసిరకం ఉత్పత్తులు ఆరోగ్యానికి హానికరం కావచ్చు. అదే విధంగా కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల రోజువారీ ప్రోటీన్ మోతాదు పెరుగుతుంది. ఇది అందరికీ మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా కిడ్నీ సమస్యలు ఉన్నవారికి లేదా ఇప్పటికే ఎక్కువ ప్రోటీన్ తీసుకుంటున్నవారికి ఇది ఒత్తిడిని కలిగించవచ్చు. ఇక చర్మం మెరుగుపడటం లేదా కీళ్ల ఆరోగ్యం కోసం కొల్లాజెన్ ఉపయోగపడుతుందని చెప్పినా, దీనికి సంబంధించిన శాస్త్రీయ ఆధారాలు మిశ్రమంగా ఉన్నాయి. కొంతమంది వ్యక్తులకు మాత్రమే స్వల్ప ప్రయోజనం కనిపించవచ్చు. ఇది వృద్ధాప్యానికి పూర్తిస్థాయి పరిష్కారం కాదని వైద్యులు సూచిస్తున్నారు. కొల్లాజెన్ సప్లిమెంట్స్ ను వాడడం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. కేవలం సప్లిమెంట్స్ పైనే ఆధారపడకుండా సహజంగా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే మార్గాలను కూడా వారు తెలియజేస్తున్నారు.

### ఈ ఆహారాలను తీసుకోవాలి..

విటమిన్ సి ఎక్కువగా ఉన్న నిమ్మకాయలు, బెర్రీలు, బెల్ పెప్పర్లు వంటి ఆహారాలను తీసుకోవాలి. గుడ్లు, చేపలు, పప్పులు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. వీటితో పాటు ఎక్కువగా సూర్యకిరణాలు చర్మంపై పడకుండా చర్మాన్ని రక్షించుకోవాలి. పొగ తాగడం మానేయాలి. సరైన నిద్ర, వ్యాయామం ద్వారా సహజంగానే కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుకోవచ్చు. కొల్లాజెన్ సప్లిమెంట్లు కొంతవరకు ప్రయోజనం ఇవ్వవచ్చు కానీ అవి అందరికీ అవసరం పడవని వీటిని వాడడం వల్ల జీర్ణ సమస్యలు, అలర్జీలు వంటి సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి సప్లిమెంట్స్ ను ప్రారంభించే ముందు వైద్యుడి సలహా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా సహజంగా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుకోవచ్చని వారు తెలియజేస్తున్నారు.

# మహిళలు తరచూ స్ట్రెంగ్త్ ట్రెయినింగ్ వ్యాయామాలు చేస్తే.. ఎన్నో లాభాలు..

చాలా మంది మహిళలు వ్యాయామం విషయంలో ప్రధానంగా కార్డియోపై ఎక్కువగా దృష్టి పెడతారు. త్వరగా బరువు తగ్గాలంటే కార్డియో మంచిదని, వెయిట్ ట్రెనింగ్ చేస్తే శరీరం స్థూలంగా కనిపిస్తుందని ఒక సాధారణ అపోహ చాలా మందిలో ఉంది. కానీ వాస్తవానికి స్ట్రెంగ్త్ ట్రెనింగ్ మహిళలకు ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది. ఇది కేవలం కొవ్వు తగ్గించడమే కాకుండా శరీరాన్ని లోపల నుంచి బలపరుస్తుంది. ఆరోగ్యం, ఫిట్‌నెస్ విషయానికి వస్తే కార్డియో కంటే స్ట్రెంగ్త్ ట్రెనింగ్ కు ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి. వయస్సు 20 నుంచి 60 ఏళ్లు, ఎంతైనా సరే.. మహిళలకు స్ట్రెంగ్త్ ట్రెనింగ్ తప్పనిసరి. జిమ్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా ఇది శరీరాన్ని ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. స్ట్రెంగ్త్ ట్రెనింగ్ వల్ల మహిళలకు కలిగే ప్రయోజనాల గురించి కూడా వారు తెలియజేస్తున్నారు. మహిళలకు స్ట్రెంగ్త్ ట్రెనింగ్ ఎందుకు ముఖ్యమైనది, దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



### ఎముకలు బలంగా మారుతాయి..

స్ట్రెంగ్త్ ట్రెనింగ్ ద్వారా కండరాలుపెరుగుతాయి. దీని వల్ల బేసల్ మెటాబాలిక్ రేట్ పెరుగుతుంది. అంటే విశ్రాంతిలో ఉన్నప్పటికీ ఎక్కువ కాలరీలు ఖర్చవుతాయి. కార్డియో కేవలం వ్యాయామ సమయంలో మాత్రమే కాలరీలు బర్న్ చేస్తుంది. అలాగే మహిళల్లో వయస్సు పెరిగే కొద్దీ, ముఖ్యంగా మెనోపాజ్ తర్వాత ఆస్టియోపొరోసిస్ ప్రమాదం పెరుగుతుంది. స్ట్రెంగ్త్ ట్రెనింగ్ ఎముకల సాంద్రతను పెంచి ఎముకల ప్రమాదాలను తగ్గిస్తుంది. రోజువారీ పనుల నుండి సరుకులు ఎత్తడం, పిల్లలతో ఆడడం వంటి పనులన్నింటికీ శక్తి అవసరం పడుతుంది. స్ట్రెంగ్త్ ట్రెనింగ్ వల్ల ఈ పనులన్నింటినీ సులభంగా చేయగలుగుతారు. స్ట్రెంగ్త్ ట్రెనింగ్ హార్మోన్ల స్థాయిలపై సానుకూల ప్రభావాన్ని చూపిస్తుంది. ఇది ఎండార్ఫిన్స్ పెంచి, కార్టిసోల్ ను నియంత్రిస్తుంది. దీని వల్ల మానసిక స్థితి మెరుగుపడి, ఒత్తిడి తగ్గుతుంది. అలాగే బలమైన కండరాలు కీళ్లకు మద్దతును ఇస్తాయి. దీని వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది ,సమతుల్యత మెరుగుపడుతుంది.

### షుగర్ లెవల్స్ అదుపులో..

అలాగే స్ట్రెంగ్త్ ట్రెనింగ్ వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. దీని వల్ల టైప్ 2 డయాబెటిస్ ప్రమాదం సుమారు 30% వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా 35 సంవత్సరాల తర్వాత మహిళల్లో శారీరక సామర్థ్యం తగ్గడం ప్రారంభమవుతుంది. కానీ రెగ్యులర్ స్ట్రెంగ్త్ ట్రెనింగ్ వల్ల శరీర బలం, స్వతంత్రత ఎక్కువ కాలం నిలుస్తాయి. మహిళలకు స్ట్రెంగ్త్ ట్రెనింగ్ ఇలా అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుందని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా బరువులు ఎత్తడం వల్ల మహిళలు లావుగా కనిపించరని కూడా వారు చెబుతున్నారు.

# పిల్లల గదిలో ఏసీ ఉష్ణోగ్రత ఎంత ఉండాలో తెలుసా?



ఈ రోజుల్లో చాలా ఇళ్లలో పిల్లలు కూడా ఏసీ గదుల్లోనే నిద్రపోతున్నారు. అయితే ఏసీని సరిగ్గా వాడకపోతే, అది పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే తల్లిదండ్రులు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.

### గది ఉష్ణోగ్రత ఎంత ఉండాలి?

పిల్లల గదిలో ఉష్ణోగ్రత $23^{\circ}C$ - $27^{\circ}C$ మధ్య ఉండటం మంచిది. చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉంటే జలుబు, దగ్గు, అలర్జీ సమస్యలు రావచ్చు. గాలి నేరుగా తగలకుండా చూడండి. ఏసీ గాలి పిల్లలపై నేరుగా పడకూడదు. ఇది చర్మం, శ్వాసకు ఇబ్బందులు కలిగించవచ్చు.

### సరైన దుస్తులు అవసరం

పిల్లలకు తేలికైన, సౌకర్యవంతమైన బట్టలు వేయాలి. శరీరం పూర్తిగా కప్పేలా ఉండాలి. ఎప్పుడూ ఏసీ ఆన్‌లో ఉంచొద్దు. 3-4 గంటలకొకసారి ఏసీ ఆపడం మంచిది. కొంతసేపు గదిలో సహజ గాలి రావడం అవసరం. ఆస్తమా ఉన్నవారు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు, చర్మ అలర్జీలు ఉన్నవారు, జ్వరం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారు ఈ పరిస్థితుల్లో ఉన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు ఏసీ గదిలో నిద్రపోవడం తప్పు కాదు. కానీ సరైన ఉష్ణోగ్రత, గాలి దిశ, దుస్తులు వంటి విషయాలు జాగ్రత్తగా చూసుకుంటేనే వారు ఆరోగ్యంగా ఉంటారు. చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద సమస్యలను నివారించవచ్చు.

# సాలీడు కాటు ప్రమాదకరమైందా.. సాలీడు కాటు వేస్తే ఏమవుతుంది..?



సినిమాలో పీటర్ పార్కర్ ఒక స్పైడర్ కాటు వల్ల సూపర్ పవర్స్ పొందాడు. కానీ నిజ జీవితంలో మాత్రం స్పైడర్ బైట్ ప్రమాద కరంగా మారవచ్చు. Chris Keegan అనే యూకే వ్యక్తికి జరిగిన ఘటనే దీనికి ఉదాహరణ. అతని చేతిపై ఉన్న చిన్న కాటును మొదట పట్టించుకోలేదు. తర్వాత అది ఎర్రగా మారడంతో మెడిసిన్ తీసుకున్నాడు. కానీ పరిస్థితి క్రమంగా క్షీణించడం మొదలు పెట్టింది. చేయి వాపులకు గురై, ఊదా రంగులోకి మారి, బౌలింగ్ బాల్ సైజ్‌కి చేరింది. చివరకు ఆసుపత్రికి వెళ్లగా, ఇన్ఫెక్షన్ వ్యాపించకుండా ఉండేందుకు శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. సాధారణంగా సాలీడు కాట్లు హానికరం కావు. చాలా సందర్భాల్లో వాటిని అందరూ అస్సలు గమనించకపోవచ్చు. కానీ కొందరిలో చర్మం ఎర్రబారడం, నొప్పి, వాపు, చర్మంపై పుండ్లు వంటి లక్షణాలు కనిపించవచ్చు. వైద్యుల ప్రకారం నిజంగా సాలీడు కాటు వేసిందో లేదో కచ్చితంగా చెప్పడం కూడా కష్టమని సాలీడు కాటును చూసినప్పుడే దానిని నిర్ధారించవచ్చునని వారు చెబుతున్నారు.

### కొన్ని రకాల సాలీడ్లు మాత్రమే ప్రమాదకరం..

ప్రపంచంలో కొద్ది రకాల సాలీడ్లు మాత్రమే మనుషులకు ప్రమాదకరం. వాటిలో విడో స్పైడర్, రెక్లూస్ స్పైడర్ వంటి కొన్ని జాతుల సాలీడులకు మాత్రమే మనుషులను గాయపరచగలిగేంత పెద్ద కోరలు ఉంటాయి. సాధారణ స్పైడర్ కాటు వేసిన చోట చర్మం ఎర్రగా మారడం, వాపు, దురద, నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కానీ విడో స్పైడర్ కాటు లక్షణాలు అయితే 1-3 రోజుల వరకు కనిపిస్తాయి. కాటు చుట్టూ నొప్పి, వాపు ఉంటుంది. ఇది పొట్ట, వెన్ను, ఛాతికి వ్యాపించవచ్చు. పొత్తి కడుపు బిగువుగా ఉండడం లేదా తీవ్రమైన కండరాల నొప్పులు ఉంటాయి. వాంతులు, వికారం, వణుకు, చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే సాలీడు కాటుకు చికిత్స ఎలా చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### ప్రథమ చికిత్స ఇలా చేయాలి..

చాలా సందర్భాల్లో ఇంట్లోనే ఫస్ట్ ఎయిడ్‌తో చికిత్స చేయవచ్చు. సాలీడు కాటు వేసిన చోట గోరువెచ్చని నీటితో, సబ్బుతో కడగాలి. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా యాంటీ బయోటిక్ క్రీమ్ రాయాలి. కాటుకు గురైన చోట ఐస్ ప్యాక్ పెట్టి వాపు తగ్గించాలి. దురద, వాపు తగ్గేందుకు యాంటీ హిస్టమిన్ మందులు తీసుకోవచ్చు. నొప్పి ఉంటే ఐబుప్రోఫెన్ లేదా పారాసిటమాల్ తీసుకోవచ్చు. అయితే కొన్ని సందర్భాల్లో స్పైడర్ కాటు తీవ్రమవుతుంది. కాటు వేసిన చోట సమస్యలు తలెత్తుతాయి. బ్రౌన్ రెక్లూస్ సాలీడు కాటు వల్ల కణజాల క్షయం చెందిన గాయాలు సాధారణంగా కనబడతాయి. చర్మ కణజాలం నశిస్తుంది. పుండ్లు, బొబ్బలు రావడం జరుగుతుంది. ఇవి నెమ్మదిగా మానిపోవడం, మచ్చలు పడటం కూడా జరుగుతుంది.

### ఈ లక్షణాలు కనిపిస్తే అలర్ట్ అవ్వాలి..

కాటు వేసిన చోట ఎరుపు చీము లేదా పసుపు రంగు స్రావం కనిపిస్తే ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అత్యల్ప సందర్భాల్లో ప్రమాదకరమైన స్పైడర్ కాటు చిన్నారులకు ప్రాణాపాయం కలిగించవచ్చునని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా స్పైడర్ కాట్లు చిన్నవే అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో అవి తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు దారి తీస్తాయి. కనుక కాటు వేసిన చోట వాపు పెరగడం, నొప్పి ఎక్కువవడం, రంగు మారడం వంటి లక్షణాలను గమనించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. సాలీడు కాటును అన్నిసార్లు తేలికగా తీసుకోకూడదు. చిన్న సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయకూడదని, సమయానికి చికిత్స తీసుకుంటే పెద్ద ప్రమాదాన్ని నివారించవచ్చునని వైద్యులు చెబుతున్నారు.

## మహిళాబిల్లు, పునర్విభజన చట్టం..రెంటికీ లింకుపై విపక్షాల ఆందోళన

### పార్లమెంట్‌లో జరిగే చర్చతో తేలనున్న విషయం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 15 చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి, నియోజక వర్గాల పునర్విభజనకు లింకు పెట్టడం ఎందుకని ప్రభుత్వాన్ని విపక్ష రాజకీయ పార్టీలు నిలదీస్తున్నాయి. ఇందులో కుట్ర కోణం దాగివుందని అంటున్నాయి. నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ఇప్పటికే దీనిపై అనేక కోణాల్లో విమర్శలు వస్తున్నాయి. దక్షిణాదికి అన్యాయం జరగబోతోందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సిఎం స్టాలిన్ తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ రెంటిని కలపడంపైనా మండిపడు తున్నారు. అలాగే ఇదే విషయమై సామాజిక ఉద్యమకారులు ప్రశ్నించారు. కేంద్రం ఎంపీలకు పంపిణీ చేసిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై వివిధ పక్షాలకు చెందిన నాయకులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లులో మొత్తం లోక్‌సభ స్థానాలను గరిష్ఠంగా 850కి పెంచాలని ప్రతిపాదించినప్పటికీ వాటిని రాష్ట్రాల వారీగా ఏ ప్రాతిపాదికన అమలు చేస్తారన్న దానిపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనధికారికంగా చెప్పినట్లు ఇప్పుడున్న సీట్లను 50శాతం పెంచితే అన్ని రాష్ట్రాల్లోనూ ఆ వాటా ప్రకారం పెరుగుతాయి. అలాకాకుండా ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం... అంటే 2011 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని నియోజకవర్గాలను పునర్విభజిస్తే కుటుంబ నియంత్రణ అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని వాదిస్తున్నారు. ఇది ఆందోళనకరంగా కనిపిస్తోందని దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు పలువురు పేర్కొంటున్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే నియోజవర్గాల పునర్విభజన చేయకతప్పదన్న అభిప్రాయాన్ని తప్పుపట్టారు. లోక్‌సభ, అసెంబ్లీల్లో ప్రస్తుతం ఉన్న స్థానాల సంఖ్యకు అనుగుణంగానే మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండు చేశారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చలు జరపాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు. ఇందుకు సంబంధించిన బిల్లు ముసాయిదా ప్రతులను ఇంతవరకు ఎంపీలకు ఇవ్వకపోవడాన్ని, ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడాన్ని ప్రశ్నించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న సీట్లను 543 నుంచి 850 వరకు పెంచాల్సిన అవసరం ఏముందని నిలదీస్తున్నారు. లోక్‌సభ సీట్లను 850కి పెంచితే అది ప్రపంచంలోనే అతి భారీ చట్ట సభ అవుతుందని అన్నారు. అది సభాకార్యకలాపాల నిర్వహణపై ప్రభావం చూపుతుందని తెలిపారు. గతంలో సభ ఏడాదిలో 150 రోజుల పాటు సభ జరిగేదని ఇప్పుడు 55 రోజులపాటు కూడా జరగడం లేదని గుర్తు చేశారు. రిజర్వేషన్లలో ఓబీసీలకు ఉప కోటా లేకపోవడాన్ని కొందరు ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లలో కూడా రిజర్వేషన్ల గురించి అప్పుడే చర్చ మొదలయ్యింది. మొత్తంగా ఈ విషయంలో పార్లమెంటులో చర్చ జరిగితే తప్ప సరైన సమాధానం రాదు. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం అయితే పునర్విభజన పక్కన పెట్టాలని అంటున్నారు.

## సిఎం రేవంత్ తీరుపై బిజెపి మండిపాటు

- అనుమానాలతో గందరగోళం సృషించవద్దు
- రేవంత్ ప్రధానికి లేఖ రాయడంపై పార్టీ నేతల విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్15 మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై సిఎం రేవంత్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెంటినీ కలపడాన్ని కుట్ర కోణంగా అభిప్రాయపడ్డారు. దీనిపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. అయితే రేవంత్ అభిప్రాయాలను బిజెపి నేతలు తోసిపుచ్చారు. పార్లమెంట్ అత్యున్నత వేదిక అని, అక్కడే జరగబోతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్‌కు అవగాహన లేదని బండి సంజయ్ కూడా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కూడా స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. భయాన్ని వ్యాప్తి చేయడం ఆపండి. రాజ్యాంగం లోని ఆర్టికల్ 81ను చదవండి. డీలిమిటేషన్ కేవలం జనాభాపైనే ఆధారపడదు. అవసరమైన ఇతర అంశాలను కూడా డీలిమిటేషన్ కమిషన్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. సీట్ల పెంపు కోసం ఏ ఫార్ములాను అనుసరించాలనే నిర్ణయాన్ని ఆ కమిషన్‌కే వదిలారు. అయినా ఎలాంటి కారణం లేకుండా మీరు రాజకీయాలు చేస్తున్నారు.. షేమ్ అని రామచందర్‌రావు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దని రేవంత్ అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రామచందర్‌రావు స్పందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇలాంటి అనుమానాలతు, వ్యాఖ్యలతో ఉత్తరాది, దక్షిణ్రాది మధ్య విభేదాలు సృష్టించవద్దని కిషన్ రెడ్డి అన్నారు.

## వైఎస్ జగన్ మాజీ సిపిఆర్‌వో శ్రీహరి అరెస్ట్

- సిఎంకు వ్యతిరేకంగా తపపుడు పోస్టులు పెట్టడంపై కేసు
- అరెస్ట్‌ను ధృవీకరించిన వైసిపి నేతలు



అమరావతి,ఏప్రిల్15 వైఎస్ జగన్ మాజీ సీపీఆర్‌వో పూడి శ్రీహరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో శ్రీహరి తప్పుడు పోస్టులు పెట్టించారనే ఆరోపణలు వచ్చాయి. చంద్రబాబు చేతిలో కత్తిపెట్టి యానిమేషన్ పోస్టింగ్‌లు చేసినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందడంతో చిత్తూరు జిల్లాలో కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులోనే బుధవారం శ్రీహరిని తాడేపల్లిలోని నివాసంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సమాచారం. ఆయన మొబైల్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు పూడి శ్రీహరి సీపీఆర్‌వోగా పనిచేశారు.. ఆయన ప్రస్తుతం వైసిపి మీడియా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. పార్టీ మీడియా విభాగం ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు వైసిపి తెలిపింది. ఉదయం తాడేపల్లిలోని శ్రీహరి ఇంటికి వచ్చిన పోలీసులు సోదాలు చేసి.. ఫోన్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకుని శ్రీహరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే పూడి శ్రీహరిని చిత్తూరు జిల్లా కుప్పం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో అరెస్ట్ చేసినట్లు మాజీ మంత్రి అంబటి రాంబాబు ట్వీట్ చేశారు. చిత్తూరు 2 టౌన్ సీఐ పూడి శ్రీహరిని దౌర్జన్యంగా తీసుకెళ్లారని.. ఈ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాను అన్నారు. పూడి శ్రీహరి గతంలో పలు మీడియా సంస్థల్లో పనిచేశారు.. అనంతరం 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ పాదయాత్ర చేసిన సమయంలో శ్రీహరి కీలకంగా వ్యవహరించారు. మీడియాకు సంబంధించిన వ్యవహారాల ను శ్రీహరి చక్కదిద్దారు. అలాగే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రపై అడుగడుగునా అంతరంగం పేరుతో ఓ పుస్తకాన్ని కూడా రాశారు. 2019 ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఆయనకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సీపీఆర్‌వోగా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత శ్రీహరికి వైసిపి మీడియా విభాగం బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం శ్రీహరి మీడియా విభాగం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్నారు.

# దేశానికి దిశ చూపేలా బిల్లులపై చర్చించాలి !



న్యూఢిల్లీ,ఏప్రిల్ 15 చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై పలు విమర్శలు వస్తున్నాయి. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ పార్టీలతో పాటు, పౌరసమాజంలోనూ అనుమానాలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి పార్లమెంట్ మూడు రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నది. అందువల్ల ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉంది. అనుమానాలు వ్యక్తం చేస్తున్న వారు, ఆందోళనలు చేస్తున్న వారు, విమర్శలు చేస్తున్న వారి అభిప్రయాలకు విలువనివ్వాలి. పార్లమెంట్ వేదికగా సుదీర్ఘంగా చర్చించాలి. విపక్ష, స్వపక్ష నేతలు కూడా పరస్పర వివాదాల జోలికి పోకుండా ప్రజలకు అర్థమయ్యేలా సమగ్రంగా చర్చించాలి. అఖిలపక్ష సమావేశం కన్నా పార్లమెంటులో చర్చించడమే మేలు. ఎందుకంటే ఈ చర్చకు చట్టబద్ధత ఉంటుంది. అలాగే సభ్యుల సూచనలు, సలహాలకు విలువ ఉంటుంది. ఎఐ వినియోగం, సాంకేతికత పెరిగిన ప్రస్తుత కాలంలో ఈ విషయాలపై వాటి సాయం కూడా పొందితే మంచిది. పార్టమెంటులో సుదీర్గ ఉపన్యాసాలకు తావులేకుండా, పరస్పర విమర్శలకు చోటు లేకుండా ఈ రెండు అంశాలపై సమగ్రంగా చర్చించాలి. దీనివల్ల ప్రజలకు కూడా అవగాహ కలిగేలా ఉండాలి. రాజకీయపార్టీలు స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, ఈ అంశాలపై ఓ ఏకాభిప్రాయం వచ్చేలా చూడాలి. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉంది. నిజానికి మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంట్ ముందుకు వచ్చింది. అప్పుడే ఇది చట్టంగా మారివుంటే బాగుండేది. కొత్తగా జనాభా లెక్కల తరవాత దీనిని అమలు చేస్తామని గతంలో బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం అమలు చేస్తే అన్యాయం చేసినట్లు అవుతుంది. 2029లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింతగా వికసిస్తుందని, బలోపేతం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విధాన నిర్ణయాల్లో మహిళలు ఎప్పుడైతే క్రియాశీలంగా వ్యవహరిస్తారో అప్పుడు వికసిత్ భారత్ దిశగా ప్రయాణం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్న నేపథ్యంలో దేశంలోని మహిళలకు ప్రధాని ప్రత్యేకంగా లేఖ రాశారు. నిజానికి ఇప్పటికే మహిళల రిజర్వేషన్లు అమలు జరిగివుండాల్సింది. అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నందున చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిందే. చట్టసభల్లో వారి వాణి బలంగా వినిపిస్తే ప్రజాసామ్యం మరింత బలోపేతం అవుతుంది. అయితే లోక్‌సభ సీట్లు పెరిగితేనే మహిళల రిజర్వేషన్లు అమలు సులువవుతందని ప్రభుత్వ వాదనగా ఉంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య 550ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించి లెక్కలు వెలువడటానికి ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతోనే ముందస్తు గా ఈ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకొస్తున్నట్లు కేంద ప్రభుత్వం పేర్కొంది. దాని ప్రకారం వెళ్తే ప్రజాస్వామ్య పక్రియలో మహిళా భాగస్వామ్యం పెంచడంలో జాప్యం జరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం ఏ జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనేదీ ఈ బిల్లులో చెప్పలేదు. అయితే డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదించిన బిల్లులో ఆ కమిషన్ ఏర్పాటయ్యే నాటికి అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్విభజించనున్నట్లు పేర్కొంది. అంటే దాని ప్రకారం ప్రస్తుతం అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011వే కాబట్టి వాటి ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశముంది. 850 సీట్లను ఏ ప్రాతిపదికన పెంచబోయేదీ ఈ బిల్లులో స్పష్టత ఇవ్వకున్నా పార్లమెంటులో చర్చ సందర్భంగా ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంది. అప్పుడు అన్ని రాష్ట్రాల్లో స్థానాలను 50శాతం పెంచుతామని చెబితే ఏయే రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు ఎన్ని పెరుగుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది. ఆ రాష్ట్రాలకు వచ్చిన సీట్లను అంతర్గతంగా పునర్విభజించుకోవడానికి 2011 జనాభా లెక్కలు పనికొస్తాయి. అలా కాకుండా దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయిస్తే డీలిమిటేషన్ కమిషన్ అంతిమంగా నివేదిక ఇచ్చేంత వరకూ ఏ రాష్ట్రం లో ఎన్ని సీట్లు పెరుగుతాయన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కమిషన్‌కు సహాయ పడటానికి ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని నియమిస్తారు. ఇందులో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలుంటారు. లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్, ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేస్తారు. నియోజకవర్గాల పునర్విభజన కోసం రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, వారి నామినీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, భౌగోళిక పరిస్థితులపై అవగాహన ఉన్న నిపుణులను, ఇతరత్రా అవసరమైన వారిని పిలిచి మాట్లాడే అధికారం ఈ కమిషన్‌కు ఉంటుంది. కమిషన్ సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు ఏర్పడితే మెజారిటీ సభ్యుల అభిప్రాయం చెల్లుబాటవుతుంది. డీలిమిటేషన్ బిల్లులో ఈ కమిషన్ ఏర్పాటు కావడానికి ముందు అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని చెప్పింది తప్పితే స్పష్టంగా ఫలానా జనాభా లెక్కల ప్రాతిపదికన అని చెప్పలేదు. 2027 జనాభా లెక్కల సేకరణ జరుగుతున్న తరుణంలో 2011 జనాభా లెక్కలను ఎలా ప్రాతిపదికగా తీసుకుంటారని ప్రతిపక్షాలు ప్రశ్నించే వీలుండటంతో ఆ దాడి నుంచి తప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తెలివిగా కమిషన్ ఏర్పాటయ్యే నాటికి ముందున్న జనాభా లెక్కల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పినట్లు కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ఓక పజిల్‌లలాగా కనిపిస్తున్నాయి. అందువల్ల పార్లమెంట్ చర్చకు విలువ ఉంటుంది. అఖిలపక్షం కన్నా పార్లమెంటులో చేస చర్చలకే ప్రాధాన్యం ఉంటుంది. విపక్షాలకు ఉన్న అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత అధికార పక్షానిది. అనుమానాలను సహేతుకంగా ప్రస్తావించడం ద్వారా విపక్షాలు తమవంతుగా కృషి చేయాలి. అప్పుడే ఈ రెండు బిల్లులపై సమగ్ర చర్చకు అవకాశం ఉంటుంది.

## పేలిన గ్యాస్ సిలిండర్లు.. నలుగురు మృత్యువాత

శ్రీ సత్య సాయి,ఏప్రిల్15 కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. గ్యాస్ మంటలు చుట్టు పక్కల వ్యాపించడంతో భారీ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు.  ÷ర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గ్యాస్ మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు భయపడి బయటకు పరుగులు తీశారు.

## డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త కోణం

### కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు ఆర్థిక బంధం

హైదరాబాద్,ఏప్రిల్15: మొయినాబాద్ డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా, ఈ కేసులో కేదార్ అనే వ్యక్తి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఏడాది దుబాయ్‌లో డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగా మరణించిన కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రరోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, కేదార్‌కు మధ్య భారీ ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ముఖ్యంగా రోహిత్, రితేష్ బ్యాంక్ ఖాతా నుంచి కేదార్‌కు రూ.25 లక్షలు బదిలీ అయినట్లు పోలీసులు పక్కా ఆధారాలు సేకరించారు. ఈ ఆర్థిక లావాదేవీల గురించి రోహిత్ రెడ్డి, రితేష్‌ని ప్రశ్నించగా ఇద్దరూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, వారు విచారణకు సహకరించడం లేదని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. మరిన్ని విషయాలు రాబట్టడానికి కస్టడీని పొడిగించాల్సిన అవసరం ఉందని పోలీసులు తమ నివేదికలో స్పష్టం చేశారు.

## అమరావతి పేరుపై స్పష్టత

అమరావతి,ఏప్రిల్15 ఏపీ రాజధాని అమరావతి పేరుపై స్పష్టత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. ఇక నుంచి అన్ని అధికారిక నోట్‌లు అమరావతి ఇంగ్లీషులో చివరన టిఐ పేరుతోనే ఉండాలని స్పష్టం చేశారు. కొందరు టిఐ బదులు టిహెచ్ఐ అని రాయడాన్ని తప్పుబట్టారు. అమరావతిని ఇంగ్లీష్‌లో రాసేటప్పుడు చివరిలో టిహెచ్ఐ కి బదులుగా టిఐ ఉండాలని తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు, అధికారులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## అమెరికా ఆర్థిక వ్యవస్థలో వసలదారుల కీలక భూమిక

- వారు ఈదేశ ఉన్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారు
- తన అత్తామామలు కూడా ఆకోవలోని వారే
- ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కీలక వ్యాఖ్యలు



న్యూయార్క్,ఏప్రిల్ 15 అమెరికా ఆర్థికవ్యవస్థలో వలసదారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ అన్నారు. అదే సమయంలో ఇమిగ్రేషన్ ప్రోగ్రామ్స్‌పై కఠిన నియంత్రణ నూ సమర్థించారు. అమెరికా పౌరసత్వం పొందడం అంటే ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడమేనని వాన్స్ స్పష్టంచేశారు. హెచ్-1బీ వ్యవస్థలో మోసాలు జరుగుతున్నాయని భావిస్తున్నట్లు చెప్పారు. నేను భారత్ నుంచి వలస వచ్చిన కుటుంబానికి చెందిన అమ్మాయిని వివాహం చేసుకున్నాను. నాకు నా అత్తమామలంటే చాలా ఇష్టం. వారు గొప్ప వ్యక్తులు. యూఎస్‌కు వారు ఎంతో సేవ చేశారు. భారత్ నుంచి వచ్చి ఇక్కడ చదువుకొని, ఈ దేశ పౌరుడిగా మారిన మా మామగారు.. అమెరికా ప్రయోజనాల కోసమే పాటుపడ్డారని వ్యాఖ్యానించారు. భారత మూలాలున్న తన అత్తింటి కుటుంబంపై జేడీవాన్స్ ప్రశంసలు కురిపించారు. అమెరికాను సుసంపన్నం చేయడంలో, ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడంలో వారు ఒక నిదర్శనంగా నిలిచారన్నారు. జార్జియా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. హెచ్-1బీ వీసాలపై అమెరికాలో నివసిస్తున్నవారు గ్రీన్‌కార్డ్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సి వస్తోందంటూ భారత సంతతి వ్యక్తి ఒకరు అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా బదులిచ్చారు. ఉషా చిలుకూరి అమెరికాలో కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికా వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. ఇరాన్‌తో చర్చల అంశంపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య ఉన్న అపనమ్మకం రాత్రికి రాత్రి పోయేది కాదని అన్నారు. ఇరాన్ ప్రతినిధులు ఒప్పందం కుదరాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లోనే ఈ సంప్రదింపులు జరగొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఆలోపే చర్చల ద్వారా శాశ్వత శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరుపక్షాలు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.

## ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో యానిమేషన్ బాహుబలి

### భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి




రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎన్నెసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

## సర్ మరో అవకాశం ఇవ్వండి

### బుచ్చిబాబు పోస్ట్.. వైరల్



ప్రస్తుతం అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ పెద్దితో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదల కానుంది. వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా రామ్‌చరణ్ 'ఎస్క్వైర్ ఇండియా'కు ఇంటర్వ్యూ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోల్లో చరణ్ స్టైలిష్ లుక్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. దీనికి దర్శకుడు బుచ్చిబాబు చేసిన కామెంట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'సర్.. మరో అవకాశం ఇవ్వండి' అని సరదాగా కామెంట్ చేశారు. ఈ చిన్న కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీంతో 'పెద్ది' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో మరో సినిమా రానుందని వార్తలు మొదలయ్యాయి. గ్యాంగ్‌స్టర్ సినిమా తీయమంటూ అభిమానులు కూడా రిప్లైలు పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ పెద్దిపై పూర్తి ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకూ విడుదలైన ఈ సినిమాలోని పాటలు ఆదరణను సొంతం చేసుకోవడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.



## కృష్ణావతారం మూవీ ట్రైలర్ విడుదల



మధురలోని అత్యంత పవిత్రమైన శ్రీ కృష్ణ జన్మభూమి వేదికగా 'కృష్ణావతారం' చిత్ర ట్రైలర్ గ్రాండ్‌గా విడుదలైంది. పవిత్ర పుణ్యక్షేత్రంలో వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ వేడుకతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. దర్శకుడు హార్దిక్ గజ్జర్ విజువల్ వండర్‌గా తెరకెక్కించిన ఈ చిత్రంలో శ్రీకృష్ణుడి పాత్రలో సిద్దార్థ్ గుప్తా నటిస్తుండగా, రాధగా సుష్మిత భట్, సత్యభామగా సంస్కృతి జయాన, రుక్మిణిగా నివాషిని కృష్ణన్ కనిపించబోతున్నారు. క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు అథశ్రీకథ మోషన్ పిక్చర్స్ పతాకాలపై సజన్ రాజ్ కురుప్, శోభా సంత్, పూనమ్ ష్రాఫ్, పార్థ్ గజ్జర్ ఈ భారీ పౌరాణిక చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రకాష్ కపాడియా, రామ్ మోరి, హార్దిక్ గజ్జర్ స్క్రీన్‌ప్లే అందించగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ అయనక బోస్ అద్భుతమైన విజువల్స్ అందించారు. మొత్తం మూడు భాగాలుగా రాబోతున్న ఈ సినిమా మొదటి అధ్యాయం మే 7, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## నన్ను నమ్మి..నడిపించిన నా దేవత

### భార్య రహస్య గోరఖ్‌పై కిరణ్ ప్రశంసలు



యువ హీరో కిరణ్ అబ్బవరం ఇప్పుడు నిర్మాతగా కొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కేఏ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయన సమర్పణలో రూపొందిన 'తిమ్మరాజుపల్లి టీవీ' చిత్రం ఏప్రిల్ 17న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ద్వారా కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సుమారు 25 మందికి పైగా కొత్త నటీనటులను, దర్శకుడు వి. మునిరాజ్‌ని పరిశ్రమకు పరిచయం చేస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో రూపొందిన ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఎంతో భావోద్వేగభరితంగా సాగింది. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం చేసిన ప్రసంగం అందరినీ కదిలించింది. 'ఈ సినిమా కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు.. పల్లెల నుంచి పెద్ద కలలతో వచ్చిన సుమారు 50 మంది టెక్నీషియన్లు, నటీనటుల జీవిత స్వప్నం' అని ఆయన తెలిపారు. తన కెరీర్‌లో ఇప్పటివరకు ఎవరినీ సహాయం కోరలేదని చెప్పిన కిరణ్, ఈసారి మాత్రం కొత్తవారి కష్టానికి గుర్తింపు రావాలనే ఉద్దేశంతో పరిశ్రమ పెద్దలు, విమర్శకులు ఈ సినిమాను ఆదరించాలని కోరారు. ఈ వేడుకలో ఆయన తన భార్య, నటి రహస్య గోరఖ్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకంగా నిలిచాయి. తాను హీరో కాకముందు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుంటూ, ఆ సమయంలో రహస్య తనకు అండగా నిలిచిందని చెప్పారు. అవకాశాల కోసం తిరిగిన రోజుల్లో కూడా ఆమె నన్ను నమ్మింది. తినడానికి కూడా కష్టమైన సమయంలో ఇంటి నుండి భోజనం తీసుకువచ్చి నన్ను ఆదుకుంది. నేను హీరో అవుతానని విశ్వసించి నా చేయి పట్టుకుంది అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్న సినిమా అయినప్పటికీ టెక్నికల్ పరంగా ఎక్కడా రాజీ పడలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ చిత్ర బృందం కష్టానికి గుర్తింపుగా, వారి కుటుంబ సభ్యుల కోసం భారతదేశంలోనే అతిపెద్ద స్క్రీన్‌పై స్పెషల్ ప్రీమియర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం విశేషం.

## టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ మూవీ కాదు

### నటుడు యశ్ ఆసక్తికర విషయం వెల్లడి




భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లోనటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయని చెప్పారు. ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. 'రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి. అది ఈ ప్రాజెక్ట్‌కి చాలా కలిసొచ్చింది. రామాయణ పార్ట్ 1లో మా ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ లేవు' అని తెలిపారు. రణ్‌బీర్ రాముడిగా కనిపించనున్న ఈ 'రామాయణ'లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు. దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది.

## వారణాసి కోసం దేవర సెట్స్ ?




సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ సెట్‌లో మహేష్ బాబుపై భారీ రివర్ ఛేజ్ మరియు కొన్ని హై-టెక్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. 'దేవర'లో వాడిన అడ్వాన్స్‌డ్ సినిమాటోగ్రఫీ టెక్నిక్స్ మరియు వాటర్ షూట్ ఎక్స్‌పర్టీస్‌ను ఈ షెడ్యూల్ కోసం ఉపయోగిస్తున్నట్లు సమాచారం.

## కామెరూన్ గ్రీన్ వరుసగా విఫలమవుతున్నాడు

### గ్రీన్‌ను కొనుగోలు చేసి కేకేఆర్ తప్పు చేసింది

### భారత మాజీ ఓపెనర్? వీరేంద్ర సెహ్వాగ్

2026 ఐపీఎల్‌లో భారీ అంచనాలతో అడుగు పెట్టిన కోల్?కతా నైట్?రైడర్స్? ఆల్?రౌండర్ కామెరూన్ గ్రీన్ వరుసగా విఫలమవుతున్నాడు. ఇప్పటిదాకా అతడి నుంచి చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ రాలేదు. అటు బ్యాటుతోపాటు బంతితోనూ ఫెయిల్ అవుతున్నాడు. దీనిపై భారత? మాజీ ఓపెనర్? వీరేంద్ర సెహ్వాగ్ స్పందించాడు. గ్రీన్?ను కొనుగోలు చేసే విషయంలో కేకేఆర్ ఫ్రాంచైజీ తప్పు చేసిందని అభిప్రాయపడ్డాడు. చేసిన? తప్పును ఒప్పుకోవడానికి సిగ్గు పడాల్సిన అవసరం లేదని కేకేఆర్?ను ఉద్దేశిస్తూ అన్నాడు. తాజాగా చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్?తో కేకేఆర్? ఓడిపోయిన అనంతరం క్రిక్?బజ్?తో మాట్లాడుతూ సెహ్వాగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్?లో సీఎస్కే నిర్దేశించిన 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేకేఆర్ 7 వికెట్ల నష్టానికి 160 పరుగులకే పరిమితమై 32 రన్స్? తేడాతో ఓడింది. ఈ మ్యాచ్?లో గ్రీన్? డకౌట్? అయ్యాడు. ఇప్పటిదాకా ఈ సీజన్?లో ఐదు మ్యాచ్?లు ఆడిన గ్రీన్ చేసింది కేవలం 56 పరుగులే కావడం గమనార్హం. బౌలింగ్?లోనూ ప్రభావం చూపించలేదు. ఒకే వికెట్? తీశాడు. దీంతో కామెరూన్? గ్రీన్?ని అంత డబ్బు పెట్టి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని సెహ్వాగ్? అభిప్రాయపడ్డాడు. కాగా, గతేడాది జరిగిన మినీవేలంలో గ్రీన్?ను కేకేఆర్ రూ.25.20 కోట్లకు కొనుగోలు చేసింది."కేకేఆర్ వద్ద చాలా డబ్బు ఉండడంతో కామెరూన్ గ్రీన్?లాంటి ఆటగాడిపై రూ. 25-27 కోట్లు వెచ్చించింది. కానీ అతడు జట్టుకు భారంగా మారాడు. అతడి మ్యాచ్?లో ఆడిస్తే, పరుగులు చేయడం లేదు. ఒకవేళ అతన్ని జట్టులోకి తీసుకోకపోతే, అంత డబ్బు ఖర్చుపెట్టి బెంచ్‌కే ఎందుకు పరిమితం చేశారని ఫ్యాన్స్? ప్రశ్నిస్తారు. అందుకే గ్రీన్ విషయంలో కేకేఆర్ తప్పు చేసింది. గ్రీన్?ను ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి కోనుగోలు చేశామని ఒప్పుకోవాలి. అందుకు సిగ్గుపడాల్సిన పనిలేదు. ఇప్పటికైనా అతన్ని జట్టు నుంచి తొలగించి, వేరొకరికి అవకాశం కల్పించండి. అతని బ్యాటింగ్, బౌలింగ్ రెండింటి వల్ల టీమ్?కు ఎలాంటి ఉపయోగం లేదు" అని సెహ్వాగ్? అన్నాడు.

